జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 135 | హైదరాబాద్, జులై 29 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# వరద బీభత్సం



## జూరాల ప్రాజెక్టుకు పోటెత్తిన వరద..
## 22 గేట్లు ఎత్తివేత

గద్వాల/అయిజ/శ్రీశైలం : కృష్ణా బేసిన్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణ పూర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తుతున్నది. ఆల్మట్టికి ఇన్‌ఫ్లో 1,57,729 క్యూసెక్కులు ఉండగా అవుట్‌ఫ్లో 1,65,102 క్యూసెక్కులుగా నమోదైంది. పూర్తిస్థాయి నీటిమట్టం 1705 అడుగులకుగానూ ప్రస్తుతం 1697.24 అడుగులకు చేరగా.. సామర్థ్యం 129.72 టీఎంసీలు ఉండగా.. ప్రస్తుతం 91.90 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. నారాయణపూర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 1,65,000 క్యూసెక్కులు ఉండగా.. 26 గేట్లు తెరవగా.. అవుట్‌ఫ్లో 1,66,900 క్యూసెక్కులు ఉండగా.. పూర్తిస్థాయి నీటిమట్టం 1615 అడుగులకుగానూ 1609.97 అడుగులు నిల్వ ఉండగా.. సామర్థ్యం 37.640 టీఎంసీలకు గానూ 26.58 టీఎంసీలు నిల్వ ఉన్నాయి.

**తుంగభద్ర డ్యాంకు వరవళ్లు తొక్కుతున్న వరద..**

అలాగే టీబీ డ్యాంకు వరద పరవళ్లు తొక్కుతున్నది. ఇన్‌ఫ్లో 88,270 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 1,078 క్యూసెక్కులుగా నమోదు కాగా పూర్తిస్థాయి సామర్థ్యం 105.788 టీఎంసీలకుగానూ 62.060 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. నీటిమట్టం 1633 అడుగులు ఉండగా.. 1620.26 అడుగులకు చేరినట్లు డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు. కర్ణాటకలోని ఆర్డీఎస్‌కు వరద రాక మొదలైంది. శుక్రవారం ఆనకట్టకు 1,527 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. 834 క్యూసెక్కులు కన్‌స్ట్రక్షన్ స్లూయిస్ ద్వారా సుంకేసుల బ్యారేజీకి విడుదల చేసినట్లు ఆర్డీఎస్ ఏఈ రాందాస్ తెలిపారు.

**జూరాలకు భారీ వరద..**

కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణ పూర్ డ్యాంల నుంచి నీటి విడుదల కొనసాగుతుండడంతో జూరాలకు వరద నమోదవుతున్నది. శుక్రవారం ఉదయం 35 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా 3 గేట్ల నుంచి.. ఆ తర్వాత సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఇన్‌ఫ్లో 37,951 చేరుకోగా 7 గేట్ల ద్వారా, సాయంత్రం 6 గంటల తర్వాత 22 గేట్లను తెరచి దిగువకు 1,22,262 క్యూసెక్కులు వదిలారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6.569 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. విద్యుత్ ఉత్పత్తికి 37,252 క్యూసెక్కులు వినియోగిస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతలకు 750 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్-1కు 650 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 390 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి 10,831 క్యూసెక్కులు వచ్చి చేరింది. నీటినిల్వ 885 అడుగులకుగానూ ప్రస్తుతం 825.90 అడుగులకు చేరగా.. పూర్తిస్థాయి సామర్థ్యం 215 టీఎంసీలు కాగా 45.53 టీఎంసీలు నిల్వ ఉన్నాయి.

## ఉధృతంగా గోదావరి ప్రవాహం..

**భద్రాచలం - ఛత్తీస్‌గఢ్ మధ్య నిలిచిన రాకపోకలు**



భద్రాద్రి కొత్తగూడెం : భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం శుక్రవారం రాత్రి 9 గంటలకు 53.1 అడుగులకు చేరుకుంది. దీంతో భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ప్రియాంక ఆల మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఎగువ నుంచి వరద ఉధృతి పెరుగుతుండడంతో 14,32,336 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో గోదావరి ప్రవాహం అంతకంతకు పెరుగుతుండడంతో భద్రాచలం- వెంకటాపురం, భద్రాచలం- ఛత్తీస్‌గఢ్ ప్రాంతాలకు వెళ్లే రాష్ట్రీయ రహదారులపై రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే బూర్గంపహాడ్ మండలంలోని సారపాక- నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, ఇరవెండి- అశ్వాపురం రహదారులపై రాకపోకలూ నిలిచిపోయాయి. దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక, గంగోలు, రేగుబల్లి గ్రామాలు జల దిగ్బంధంలో ఉన్నాయి. అత్యవసర సేవల కోసం ప్రభుత్వం భద్రాచలం పట్టణంలోని బీపీఎల్ స్కూల్ ప్రాంగణంలో హెలికాప్టర్‌ను సిద్ధంగా ఉంచింది.

## మూసీ నదికి భారీగా ఇన్‌ఫ్లో..

**8 గేట్ల ద్వారా నీరు విడుదల**



ఎగువన కురుస్తున్న వర్షాలతో మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం పెరిగింది. శుక్రవారం ఉదయం 38,852 క్యూసెక్కులు రాగా.. 9 గేట్లను 9 అడుగుల మేర ఎత్తి 57 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. మధ్యాహ్నం తర్వాత ఇన్‌ఫ్లో తగ్గడంతో 8 గేట్లను 4 అడుగుల మేర ఎత్తి 19,217 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం 21,319 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. కుడి కాల్వకు నీటిని నిలిపివేయగా, ఎడమ కాల్వకు 141 క్యూసెక్కులు వదులుతున్నారు.

## మొహర్రం.. హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నం : కేసీఆర్



హైదరాబాద్ : రాష్ట్రంలోని ముస్లిం సోదరులకు ముఖ్యమంత్రి కేసీఆర్ మొహర్రం శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు జరుపుకునే మొహర్రం త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. నాటి కాలంలో ఇమామ్ హసన్, ఇమామ్ హుస్సేన్ సహా పలువురి త్యాగాలను స్మరించుకుంటూ మొహర్రం సాగుతుందన్నారు. త్యాగాలకు గుర్తుగా రాష్ట్రవ్యాప్తంగా హిందూ, ముస్లిం సోదరులు తరతరాలుగా మొహర్రం పండుగను నిర్వహిస్తున్నారని సీఎం గుర్తు చేశారు. పీర్ల పండుగ పేరుతో తెలంగాణలో హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మొహర్రం నిలిచిందన్నారు. హిందువులు హసన్, హుస్సేన్‌లను ఆశన్న, ఊశన్నలనే పేర్లతో పీరీలను ఎత్తుకొని పాటలు పాడుకుంటూ, నాటి వారి త్యాగాలను పేరుపేరునా కీర్తిస్తూ, త్యాగానికి చిహ్నంగా నిప్పుల గుండాల పై నడుస్తారని సీఎం తెలిపారు. గంగా జమున తెహజీబ్‌కు ప్రతీకగా నిలిచి, దేశానికే ఆదర్శంగా లౌకికవాద స్ఫూర్తిని మొహర్రం నింపుతున్నదన్నారు సీఎం కేసీఆర్.



## ఏసీబీ డైరెక్టర్‌గా ఏఆర్ శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్ : అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డైరెక్టర్‌గా ఐజీ ఏఆర్ శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏసీబీ ఏడీజీ రవిగుప్తాను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. (మిగతా 5లో..)


## ఆగస్టు 3 నుంచి అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్ : ఆగస్టు నెల 3 వ తేదీ నుంచి రాష్ట్ర శాసనసభ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల జులై 31న (సోమవారం) మధ్యాహ్నం 2 గంటల నుంచి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర కేబినెట్ సమావేశాన్ని నిర్వహించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. ఈ సందర్భంగా.. (మిగతా 3లో..)

## అత్యధికంగా ఇందిరపై అవిశ్వాసాలు..

**మోదీపై ఇది రెండోది.. ఒక్కసారి నెగ్గని అవిశ్వాస తీర్మానం**



ఢిల్లీ: మణిపూర్ అంశం ఇపుడు జాతీయ స్థాయిలో హాట్ టాపిక్‌గా మారింది. అధికార, విపక్ష కూటమి మధ్య మణిపూర్ అంశం నిప్పు రాజేస్తోంది. మే 3వ తేదీన మణిపూర్‌లో ఉన్నట్లుండి హింస ప్రజ్వరిల్లగా దాదాపు రెండున్నర నెలలు వెయిట్ చేసిన కాంగ్రెస్ సహా బీజేపీ ప్రత్యర్థి పార్టీలిపుడు పార్లమెంటు వేదికగా విజృంభిస్తున్నాయి. మణిపూర్ పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంటు వేదికగా స్పందించాలని విపక్షాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. మోదీని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు పార్లమెంటులోను,

## ప్రభుత్వ అత్యవసర సేవల సిబ్బందికి అభినందనలు.. మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ అత్యవసర సేవల సిబ్బందికి రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు. సహాయక చర్యల్లో నిమగ్నమై ప్రజలకు ఇబ్బంది కలగకుండా మీరు చేస్తున్న సేవలు అమూల్యం అని మంత్రి కొనియాడారు. సీఎం కేసీఆర్ నిరంతర పర్యవేక్షణలో విపత్తు నిర్వహణ, పోలీసు, మున్సిపల్, పంచాయతీ, ఆరోగ్య సహా అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్న తీరు అభినందనీయం అని మంత్రి పేర్కొన్నారు. వానలు తగ్గుముఖం పట్టే వరకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.
వేతనం : 15,000/- P.M. + TA DA Actual
Forward applications through WhatsApp to the following no
AP Contact
9441503772, 9000621111
TS Contact
9154958315,8886022523
మాస్టర్ కీ TV ఛానల్
Sneha TV
NEWS IS RIGHT

## ప్రజల సహాయార్థం అధికార యంత్రాంగం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది

### ప్రత్యేక అధికారి భారతి హెూళికేరి



మంచిర్యాల బ్యూరో, జూలై 28, ప్రజా పాలన :ప్రజలకు సహాయం అందించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఎలప్పుడూ సిద్ధంగా ఉంటుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి, ప్రత్యేక అధికారి భారతి హెూళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, హాజీపూర్ మండల తహశిల్దార్ రాజలింగుతో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటిమట్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుండి జిల్లాలోకి వరదనీరు అధికంగా చేరుతుందని, ఈ పరిస్థితులలో ప్రజలకు సహాయం అందించేందుకు అధికార యంత్రాంగం 24 గంటలు అందుబాటులో సిద్ధంగా ఉంటుందని తెలిపారు. వరద పరిస్థితుల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్టులలోకి చేరుతున్న వరదనీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రాజెక్టుల సామర్థ్యానికి అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 7 మున్సిపాలిటీలు, 311 గ్రామపంచాయతీలలో అధికారులు సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని, 24 గంటల పాటు పరిస్థితులను పర్యవేక్షిస్తూ తీవ్రమైన స్థితి ఏర్పడినట్లయితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, మంచిర్యాల తహశీల్దార్ పిన్న రాజేశ్వర్, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ కలిసి మంచిర్యాల పట్టణంలోని రాంనగర్, ఎన్.టి.ఆర్. నగర్ లోకి చేరిన వరద పరిస్థితులను పర్యవేక్షించారు. వరద నీటిలోకి ప్రజలు ఎవరు వెళ్ళకుండా బందోబస్తు చర్యలు పకడ్బంధీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో తహశిల్దార్ జ్యోతి, మున్సిపల్ కమీషనర్ రమేష్, మున్సిపల్ చైర్పర్సన్ ప్రభాకర్ లతో కలిసి గోదావరి నది పరివాహక ప్రాంతంలో పాటు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమాలలో హాజీపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అబ్దుల్ హై, మున్సిపల్ సిబ్బంది, ఎల్లంపల్లి ప్రాజెక్టు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కెప్టెన్ ఎవరు..?



న్యూఢిల్లీ, జూలై 28, : ఇండియా కూటమికి సారథ్యం వహించే నేత ఎవరు అనేది ఆసక్తికరంగా మారింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ కాబట్టి యుపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ పేరు వినిపిస్తున్నప్పటికీ ఇంతవరకు అధికారికంగా ప్రకటించలేదు. 2004 నుంచి యుపీఏ చైర్ పర్సన్ గా ఉంటున్న సోనియాగాంధీ పేరు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. గత పది రోజుల నుంచి ఇండియా కూటమికి నేత ఎవరు అనే చర్చ కొనసాగుతోంది. యుపీఏ చైర్ పర్సన్ గా ఆమె సమర్ధవంతంగా వని చేశారు. 2??004 నుంచి 2014 వరకు బలమైన ఎన్డిఏ కూటమిని మట్టి కరిపించి రెండు పర్యాయాలు అధికారంలో తీసుకురావడంలో సోనియా గాంధీ ముఖ్య భూమిక వహించిన సంగతి తెలిసిందే. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా 26 ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడిన విషయం తెలిసిందే. 'ఇండియా' పేరుతో ఏర్పడిన ఈ కూటమికి నాయకత్వం వహించేది ఎవరని రాజకీయ వర్గాలతో పాటు సామాన్యులలోనూ ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రెండు మార్లు సమావేశం అయినప్పటికీ కూటమికి నాయకుడిని ఎన్నుకోవడంపై ప్రతిపక్షాలు ఓ నిర్ణయానికి రాలేదు. ప్రస్తుతం ఈ విషయంపైనే బీజేపీ సహా ఎన్డీయే కూటమి నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రతిపక్షాల కూటమిని ముందుండి నడిపించే నాయకుడే లేడని ఎద్దేవా చేస్తున్నారు. తాజాగా ఇండియా కూటమికి నాయకుడు ఎవరన్న ప్రశ్నకు మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (ఉద్ధవ్) పార్టీ చీఫ్ ఉద్ధవ్ థాకరే స్పందించారు. ఇండియా కూటమికి నాయకుడంటూ ఎవరూ లేరని ఉద్ధవ్ స్పష్టం చేశారు. అయితే, ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని రక్షించేందుకు తామంతా కూటమిగా ఏర్పడ్డామని, కూటమిలోని పార్టీల ఉమ్మడి లక్ష్యం అదేనని వివరించారు. కూటమికి నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం అంతగా లేదని చెప్పారు. జనాలకు పెద్దగా తెలియని వ్యక్తులు కూడా అవకాశం రాగానే తమలోని నాయకత్వ లక్షణాలను ప్రదర్శించి అందరి మెప్పును పొందారని చెప్పారు. చరిత్రలో ఇందుకు చాలా ఉదాహరణలు ఉన్నాయని ఉద్ధవ్ పేర్కొన్నారు. మాజీ ప్రధాని, దివంగత నేత పీవీ నరసింహారావు ఇందుకు చక్కని ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. రాజీవ్ గాంధీ హత్యానంతరం తర్వాత ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారని ఉద్ధవ్ గుర్తుచేశారు.

**బీఆర్ఎస్ కలుస్తుందా...**

కొన్ని రోజులుగా బిజెపికి బీ టీంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ సడెన్ గా ప్లేట్ మార్చింది. విపక్ష కూటమి ఏర్పాటు చేసిన పాట్నా, బెంగుళూరు సమావేశాలకు దూరంగా ఉన్న బిఆర్ఎస్ ఎన్డియేపై అసమ్మతి నోటీసు ఇచ్చి కొత్త రాజకీయ సమీకరణాలకు ఆజ్యం పోసింది. ఐదేళ్ల క్రితం మోదీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టినప్పుడు కెసీఆర్ ఆధ్వర్యంలోని టీఆర్ఎస్ మోదీ వెంట ఉన్నారు. అప్పట్లో కాంగ్రెస్ ను వ్యతిరేకించిన కెసీఆర్ పార్టీ లోకసభలో ప్రవేశ పెట్టిన అసమ్మతి నోటీసుతో తిరిగి విపక్ష కూటమి ఇండియాకు చేరువ కావాలని చూస్తున్నారు. మణిపూర్ హింసను నిరసిస్తూ బిఆర్ఎస్ మోదీప్రభుత్వంపై అసమ్మతి నోటీసు ఇచ్చింది. బిఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వర రావు లోకసభలో అసమ్మతి నోటీసు జారీ చేశారు. ఆయన వెంట ఎంఐఎం కూడా ఉంది. ఇటీవలె బిఆర్ఎస్ కు దూరమైన ఎంఐఎం మణిపూర్ హింసపై ప్రవేశపెట్టే అసమ్మతి నోటీసుకు మద్దత్తుగా నిలిచింది. ఎంఐఎం కూడా అసమ్మతి నోటీసు ఇచ్చింది. ఎంఐఎం మాత్రం కాంగ్రెస్ కు బాసటగా నిలవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. భాగ్యలక్ష్మి వివాదంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యుపీఏ నుంచి ఎంఐఎం వైదొలగింది. ఎంఐఎం మొదటి నుంచి కాంగ్రెస్ కు దగ్గరగా ఉండేది. తిరిగి అదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని చూస్తుంది. లిక్కర్ స్కాంలో కెసీఆర్ కూతురు కవిత పేరు ఉండటంతో కొన్ని రోజులుగా బిజెపిని కానీ, మోదీ ప్రభుత్వాన్ని కెసీఆర్ పల్లెత్తు మాట అనడం లేదు. బిజెపికి బిఆర్ఎస్ బీటీంగా మారిపోయిందని ప్రచారం జరిగింది. కవిత అరెస్ట్ ను అడ్డుకోవడానికి కెసీఆర్ స్వయంగా బిజెపి అధిష్టానంతో రహస్యంగా సమావేశమైనట్లు తెలుస్తోంది. బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ ను మార్చడానికి ఎక్కువ దృష్టి పెట్టి సక్సెస్ అయ్యారు. ఎన్డీఏ ప్రభుత్వంపై అసమ్మతి నోటీసు కెసీఆర్ హైడ్రామా అనే ప్రచారం కూడా జరుగుతోంది. ఉత్తుత్తి అసమ్మతి నోటీసు అని రాజకీయ విశ్లేషకుడు ఒకరు అన్నారు. దక్షిణాదిలో కర్ణాటక నుంచి విక్టరీ సాధించిన కాంగ్రెస్ తెలంగాణలో కూడా గెలవవచ్చు అని పలు సర్వేలు చెబుతున్నాయి. కెసీఆర్ తెప్పించుకున్న సర్వేలో కూడా కాంగ్రెస్ విక్టరీ ఉండటంతో కర్ణాటక ఫలితాల తర్వాత కెసీఆర్ కు కాంగ్రెస్ భయం పట్టుకుంది. ప్రతీ సారీ కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ ఇండియా కూటమికి దగ్గరవుతున్నట్లు కనిపిస్తోంది.

# కర్ణాటకలో గేమ్ షురూ..!




బెంగళూరు, జూలై 28, :కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇంకా వందరోజులు కూడా కాలేదు ఇంతలోనే బీజేపీ ప్రజా తీర్పుకు వ్యతిరేకంగా పావులు కదపడం ప్రారంభించింది. గతంలో కర్ణాటక సహా మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర మరికొన్ని రాష్ట్రాల్లో ప్రజా ప్రభుత్వాలను కూల్చి, గద్దె నెక్కిన కమల దళం, ఇప్పుడు కర్ణాటకలో మళ్ళీ అదే కథను మళ్లీ తెరపైకి తీసుకువచ్చింది. అవును ఇది ఎవరో, ఏ అనామక నాయకుడో చేసిన చిల్లర ఆరోపణ కాదు. బీజేపీని బద్నాం చేసేందుకు నాడు రాజకీయ విశ్లేషకులు చేసిన రాజకీయ వ్యాఖ్యానం కాదు. స్వయంగా కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కేపీసీసీ చీఫ్ డీకే శివకుమార్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించి తమ వద్ద పక్కా సమాచారం ఉందని కూడా డీకే మీడియా సమావేశంలో స్పష్టం చేశారు.ఒక్క డీకేనే కాదు. మరో మంత్రి కృష్ణ బైరెగౌడ కూడా మరింత స్పష్టంగా బీజేపీ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. అదే సమయంలో,పది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, జిల్లా ఇంచార్జి మంత్రులపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాసినట్లు చెపుతున్న నకలీ లేఖ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో డీకే ఆరోపణలకు బలం చేకూరిందని అంటున్నారు. అదే సమయంలో కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మధ్య ఆది నుంచి ఉన్న విభేదాలు అడ్డు పెట్టుకుని, బీజేపీ కాంగ్రెస్ వేలితోనే కాంగ్రెస్ కంట్లో పొడిచే వ్యూహాలకు పదును పెడుతోందని అంటున్నారు. నిజానికి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం బీజేపీ అగ్ర నాయకత్వానికి తల వొంపులు తెచ్చింది. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాలికి బలపం కట్టుకుని, సర్వం తానై విస్తృతంగా ప్రచారం చేసినా, అమిత్ షా నాయకత్వంలో కేంద్ర నాయకత్వం మొత్తానికి మొత్తంగా కర్ణాటకలో తిష్ట వేసి చక్రం తిప్పినా బీజేపీ ఓటమి పాలు కావడం కమల దళానికి మింగుడు పడలేదు. అందుకే, ఆలస్యం చేయకుండా అర్జెంటుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ నాయకత్వం సిద్ధమైందనే అనుమానాలు సర్వత్రా వ్యక్త మవుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి సిద్ద రామయ్య ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసిన ఐదు గ్యారెంటీలను ఒకటొకటిగా అమలు చేయడంతో కమల దళంలో గుబులు మొదలైంది. ఐదు గ్యారెంటీల విషయంలో సిద్దూ సర్కార్ సక్సెస్ అయితే ఆ ప్రభావం మరో నాలుగైదు నెలలలో జరగనున్న తెలంగాణ, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్ అసెంబ్లీ ఎన్నికల పైనా ఉంటుందని అలాగే ఆ ఎన్నికల ఫలితాల ప్రభావం వచ్చే సంవత్సరం జరగనున్నసార్వత్రిక ఎన్నికల పైనా ఉంటుందని భయపడుతోంది. అందుకే కమల దళం మొగ్గలోనే కర్ణాటక ప్రభుత్వాన్ని కూల్చేందుకు తొందర పడుతోందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సిద్ధరామయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్నికూల్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. దీనికోసం విదేశంలో పథకం రచిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై తమ ప్రభుత్వానికి ఖచ్చితమైన సమాచారం ఉందని వెల్లడించారు.

అయితే, బీజేపీ పేరు ఎత్తకుండా ఈ కుట్ర చేసేది ఎవరో తమకు తెలుసునని డీకే పరోక్షంగా, కమలం పార్టీని వేలెత్తి చూపించారు. బెంగళూరులో ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తే తమ ప్రభుత్వానికి తెలుస్తుందని.. కుట్రకు సింగపూర్ ను వేదిక చేశారన్న డీకే.. దానికి సంబంధించిన సమాచారం తమ వద్ద ఉందని పేర్కొన్నారు. వైద్య పరీక్షల కోసం జేడీఎస్ నేత, మాజీ సీఎం కుమారస్వామి సింగపూర్‌కు వెళ్లిన సమయంలోనే డీకే శివకుమార్ ఈ వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది. అయితే కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుతం ఇలాంటి కుట్రలకు భయడదని డీకే ధీమా వ్యక్తం చేశారు. ఒక విధంగా చేతనైతే, సిద్దు సర్కార్ ను కూల్చాలని కమల దళానికి సవాలు విసిరారు. అలాగే రెవెన్యూ శాఖ మంత్రి కృష్ణ బైరెగౌడ దేశంలో ఎన్నో ప్రభుత్వాలను కూలదోసిన చరిత్ర బీజేపీకి ఉందని ఆరోపించారు. ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ ప్రయత్నాలు ప్రారంభించిందని అన్నారు. బీజేపీ కుట్రలను వమ్ము చేసేందుకు ముఖ్యమంత్రి సిద్ద రామయ్య ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రజల చేత రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చడం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అన్న ఆయన అందుకే, గతంలో లాగ చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకోవడం కాకుండా ముందు నుంచే జాగ్రత్త అవసరమన్నారు. అయితే, అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉన్న నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీలో అనూహ్యంగా అంతర్గత సంక్షోభం ఏర్పడితే తప్ప సిద్ధరామయ్య ప్రభుత్వానికి ఇప్పటికిప్పుడు వచ్చిన ముప్పులేదని పరిశీలకులు పేర్కొంటున్నారు.

# పథకాలపైనే ఆశలన్నీ....




హైదరాబాద్, జూలై 28, : తెలంగాణ సీఎం కేసీఆర్ ఇటీవలి కాలంలో వరుసగా పథకాలు ప్రవేశ పెడుతున్నారు. ఆ పథకాలన్నీ ఆషామాషీవి కాదు. ప్రజలకు రూ. లక్షలు నగదు బదిలీ చేసేవే. కానీ అన్నీ అమలు చేస్తారా అంటే... అమలు చేయడం ప్రారంభిస్తారు. కానీ ఎన్నికల్లోపు పూర్తి కావు. ఎన్నికల తర్వాత మాత్రమే ఎక్కువ మందికి అందుతాయి. అలాంటి స్కీమ్స్ నే కేసీఆర్ ఇప్పుడు ప్రకటిస్తున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకం కేసీఆర్‌కు ఎన్ని రకాల విజయాలు అందించిందో చెప్పడం కష్టం. గ్రేటర్ హైదరాబాద్‌లో ఒకప్పుడు బీఆర్ఎస్ పోటీ చేయలేకపోయింది. కానీ అధికారంలోకి వచ్చిన 99 కార్పొరేటర్ సీట్లను గెల్చుకుంది. దీనికి ప్రధాన కారణం డబుల్ బెడ్ రూం ఇళ్లేనని రాజకీయవర్గాలు గుర్తు చేసుకుంటాయి. తలసాని నియోజకవర్గంలో పాడుబడిపోయిన ఇళ్ల స్థానంలో ఓ అపార్టుమెంట్ కట్టించారు. దాన్నే మోడల్ ఫ్లాట్ గా చూపించి.. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి గ్రేటర్ ఎన్నికల్లో విజయం సాధించారు. అందు కోసం దాదాపుగా బస్తీల్లో ఉండే.. ముఖ్యంగా ఓట్లు వేసే ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. దరఖాస్తులు ఇచ్చిన వారంతా తమకు ఇళ్లు వస్తాయనే ఆశతో ఉన్నారు. ఇతర పథకాల్లోనూ అదే స్ట్రాటజీ అమలు చేస్తున్నారు. దళిత బంధు పథకాన్ని ఇప్పుడున్న పద్దతిలో అమలు చేయాలంటే..అందరికీ మరో పాతికేళ్లు పడుతుంది. ఎందుకంటే అంత తక్కువగా లబ్దిదారుల ఎంపిక జరుగుతోంది. బీసీ బంధు, మైనార్టీ బంధు కూడా తెచ్చారు. మరి మాకేంటి అని తెలంగాణలోని అన్ని వర్గాలు అడుగుతున్నాయి. బీసీ బంధు అయినా.. మైనార్టీ బంధు అయినా ఇప్పటికిప్పుడు పూర్తిగా ఇచ్చే పరిస్థితి ఉండదు. తాను మళ్లీ వస్తే అందరికీ వస్తాయని చెప్పడమే సీఎం కేసీఆర్ వ్యూహం. బీసీ చేతివృత్తుల వారికి లక్ష ఆర్థిక సాయం మొదటిదశలో నియోజకవర్గానికి కేవలం 50 మందికే ఇచ్చారు. ఈ లెక్కన 7 వేల మందికి లోపే సాయం అందింది. కానీ, ఈ స్కీం కోసం దాదాపు 5.20 లక్షల అప్లికేషన్లు వచ్చాయి. ఎన్నికల్లోపు అందిన వాళ్లు సరే.. అందాల్సిన వాళ్లు తప్పనిసరిగా సాయం కోసం.. బీఆర్ఎస్‌కు ఓటేయాల్సిందేననే భావన కల్పిస్తారు. కొంత మందికి ఇచ్చిన తర్వాత ఎన్నికలు వచ్చేశాయి..ఇది నిరంతర ప్రక్రియ.. మళ్లీ కేసీఆర్‌కే ఓటేయాల్సిన అనివార్యతను కల్పించాలని వ్యూహం అమలవుతోందని అనుకోవచ్చు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలకు ముందు వరదలు ముంచెత్తాయి. ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. అందుకే వారికి సాయం చేయడానికి ఇంటికి పదివేల చొప్పున పంపిణీ చేయాలని కేసీఆర్ నిర్ణయించారు. దరఖాస్తులు తీసుకున్నారు. కానీ గ్రేటర్ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించారు. బీజేపీ వల్లే ఇవ్వలేకపోతున్నామని.. ఎన్నికలు అయిపోగానే ఇస్తామని చెప్పారు. కానీ ఆ ప్లాన్ వర్కవుట్ కాలేదు. వరదలు వచ్చిన చోట బీ?ర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించలేదు. ఆ తర్వాత హుజూరాబాద్ ఉపఎన్నికల్లోనూ అదే పరిస్థితి. కేసీఆర్ ఆ ఎన్నికల్లో ఈటలను ఓడించడానికి ..ఏకంగా దళితులకు ఇంటికి పదిలక్షల చొప్పున ఇస్తామన్న పథకాన్ని ప్రవేశ పెట్టారు. పదిహేడు వేల కుటుంబాలకు ఇచ్చారు కూడా. కానీ అక్కడా పరాజయమే ఎదురయింది. ఆర్థిక సమస్యలు కావొచ్చు..కేసీఆర్ రాజకీయ వ్యూహం కావొచ్చు... ప్రకటిస్తున్న పథకాలు అన్నీ అందరికీ చేరవు. కానీ దరఖాస్తులు మాత్రం అందరూ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఈ ప్రభుత్వం దగ్గర మీ దరఖాస్తు ఉంది .. మళ్లీ ఈ ప్రభుత్వం వస్తేనే మీకు నిధులు వస్తాయి అన్న ఓ అభిప్రాయాన్ని పెంచడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. మొదట్లో సక్సెస్ అయిన ఈ స్ట్రాటజీ ఇప్పుడు ఫెయిలవుతోంది. అయినా వచ్చే ఎన్నికల్లోనూ దీన్నే నమ్ముకోవాలని కేసీఆర్ డిసైడయ్యారని ఆయన నిర్ణయాలను బట్టి అర్థం చేసుకోవచ్చంటున్నారు.

## ముగ్గురు అధికారులు సస్పెండ్: జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే



ఆసిఫాబాద్ జిల్లా జూలై 28(ప్రజాపాలన, ప్రతినిధి ) : జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడిన వరద పరిస్థితులలో ప్రత్యేక విధులు కేటాయించిన ముగ్గురు అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప్పొంగుతున్న వాగులు, నదుల వద్ద ప్రజారక్షణ కొరకు నియమించిన తుంపెల్లి పంచాయితీ కార్యదర్శి, వి. ఆర్. ఏ. ల అలసత్వం కారణంగా 8 సంవత్సరాల బాలుడు గల్లంతయ్యాడని, ఈ కారణంగా వీరితో పాటు కేటాయించిన విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు జనకాపూర్ వి. ఆర్. ఏ. ను ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ చట్టం-2005 క్రింద సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ జన్ను ఆరోగ్యం



సైదాపూర్ జూలై 28:సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామ శివారులో వెహికల్ తనిఖీల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేయడం జరిగింది సరియైన పత్రాలు లేని వాహనాల మీద జరిమానా విధిస్తున్నట్లు మరియు మద్యం తాగి వెహికల్ నడిపి ప్రమాదాల గురికావద్దని తప్పని పరిస్థితిలోనైనా హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయవద్దని వచ్చిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై జన్ను ఆరోగ్యం ఆరోగ్యం తెలిపారు వీరి వెంట సిబ్బంది రవీందర్ ఉన్నారు.

## భారీ వర్షాలకు తెగిన కల్వర్టులను బ్రిడ్జి లను మరమ్మతు చేయాలి



సైదాపూర్. ప్రజా పాలన జూలై 28: ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు లు, పంట పొలాలు నీటమునగడంతో మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన సైదాపూర్ సోమారం లక్ష్మన్నపల్లి దుద్దనపల్లి వెన్నంపల్లి జాగిరిపల్లి సైదాపూర్ పెర్కపల్లి ఎక్లాస్పూర్ రాములపల్లి బొమ్మకల్ ఆకునూర్ తో పాటు తదితర గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి.మండలంలోని గొల్లగూడెం సైదాపూర్ గ్రామంలో వరి పంట ఇసుకతో పూర్తిగా నీట మునిగింది.అదేవిధంగా బూడిదిపల్లి సోమారం గ్రామంలో పత్తి పంట నీటిమట్టం అయింది. కురిసిన భారీ వర్షానికి మండలంలోని గర్రపల్లె -సోమారం బ్రిడ్జి పూర్తిగా దెబ్బతింది. దీంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని పేరుకపల్లి చిలకల వాగు లోని ఎక్లాస్పూర్ లోని కల్వర్టర్ పక్షికంగా దెబ్బతింది. కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న పంటలు అధికారులు పరిశీలించాలని రైతులు కోరుకుంటున్నారు

# త్వరితగతిన వరద నష్టాన్ని అంచనా వేయండి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి

### పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎయిర్ బోట్ ప్రారంభం

### ఎమ్మెల్సీ విఠల్ రెడ్డి తో కలిసి వరద బాధితులను పరామర్శించించిన కలెక్టర్



మంచిర్యాల బ్యూరో, జూలై 28, ప్రజాపాలన:భారీ వర్షాల వలన వరదలు వచ్చి జిల్లాలో ని వివిధ ప్రాంతాల్లో నష్టం వాటిల్లిందని త్వరితగతిన వరద నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిర్మల్ జిల్లా లోని తానూరు మండలం బోల్సా గ్రామం లోని గండి పడిన చెరువును, వరద బాధిత కుటుంబాలను ఎమ్మెల్సీ విఠల్ రెడ్డి తో కలిసి కలెక్టర్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు వంట నూనె ప్యాకెట్లను అందజేసిన అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ సీరాల చెరువు చాలా పురాతన చెరువుని సుమారు గా 309 ఎకరాలలో చెరువు విస్తరించి ఉందని, 2500 ఎకరాల వరకు ఆయుకట్టు ఉందని తెలిపారు. గురువారం కురిసిన భారీ వర్షం కారణంగా బోల్సా గ్రామం లోని చెరువు కింద ఉన్న పొలాలు, గుడి కొట్టుకుపోయాయి అని, రోడ్డు కూడా దెబ్బ తిందని అన్నారు. త్వరిత గతిన ప్రత్యామ్నాయ రోడ్డు వేస్తామని, విద్యుత్ లైన్ పునరుద్ధరిస్తామని, నీటికి ఇబ్బంది లేకుండా జనరేటర్ లు కూడా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. వరద బాధితులకు నిత్యావసర సరుకులు నూనె ప్యాకట్లను అందజేశారు. అనంతరం హావర్గ వంతెనను పరిశీలించారు.

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎయిర్ బోట్ ప్రారంభం**

నిర్మల్ పట్టణం లోని బంగల్ పేట్ చెరువు లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎయిర్ బోట్ ను జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ తో కలిసి జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరదల బీభత్సానికి జిల్లా లో పలు ప్రాంతాలలో తీవ్ర నష్టం జరిగిందని, పోలీసు రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 60 మందికి పైగా కాపాడ గలిగామని, లైఫ్ జాకెట్ లు, ఎయిర్ బోట్ సహాయం తో ఇంకా సమర్ధవంతంగా సహాయక చర్యలు చేపట్టవచ్చుని అన్నారు.

## అప్రజాస్వామ్య బద్ధంగా నోటీసులు ఇవ్వడం సరికాదు

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడే భీమేష్




ఆసిఫాబాద్ జిల్లా జూలై 28 (ప్రజాపాలన,ప్రతినిధి) : అప్రజాస్వామ్య బద్ధంగా, సమస్యలు పరిష్కారం చేయకుండా బయటి వ్యక్తులు రావద్దని విద్యాశాఖ నోటీసులు ఇవ్వడం సరికాదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడే భీమేష్ శుక్రవారం ఒక ప్రకటనలు లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ కందర్భంగా బీనేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కేజీబీవీ లో మోడల్ స్కూల్స్ లోకి డీఈవో అనుమతి లేకుండా లోపలికి రావడానికి అనుమతి లేదని విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఇప్పటికీ యూనిఫామ్ ఇవ్వలేదని, ఆశ్రమ పాఠశాలల్లో కేజీభివీ లో పాఠ్యపుస్తకాలు రాలేదని, మధ్యాహ్న భోజనం నిధులు లేవని, టీచర్ పోస్టులు మద్ది చేయలేదని, ఇన్ని సమస్యలు ఉంటే పరిష్కారం చేయకుండా, సమస్యలపై పోరాడే వారిని రావద్దని ఆంక్షలు పెట్టడం సమంజసం కాదన్నారు. సాక్షాత్తు సీఎం మనమడే గచ్చిబౌలి లోని బాలికల పాఠశాల గురించి వివరించి టాయిలెట్స్ లేకపోవడంతో కొన్ని నిధులు పెట్టి మరమ్మత్తు చేశారని, అలాంటి దుస్థితి రాష్ట్రంలో చాలా ఉన్నాయన్నారు. మోడల్ పాఠశాలల్లో కనీసం టీచర్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో ఒకే ఉపాధ్యాయుడు ఉన్నటువంటి పాఠశాలలు 32 ఉన్నాయని, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా విద్యార్థులకు నాణ్యమైన చదువులు అందించడం లేదన్నారు. మన ఊరు మన బస్తి, నిధులు గుత్తేదారులు జద్దేచ్ఛగా ఇల్లులు పెట్టి దోచుకుంటే చోద్యం కనీసం విచారణ కూడా చేయలేదన్నారు. విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన తక్షణమే మన ఊరు మన బస్తి, మనబడి పేరుతో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని, తక్షణమే ఆ చర్యలను విద్యాశాఖ వెనక్కి తీసుకోవాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## గ్రామపంచాయతీలో పునరావాసం కల్పించిన సర్పంచ్ కాంతమ్మ



సైదాపూర్ ప్రజా పాలన ,జూలై 28. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఓ ఇల్లు పాక్షికంగా కూలిపోయింది, వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం జాగిరి పల్లి గ్రామానికి చెందిన నిరుపేద అయిన తొంట మల్లమ్మ బీరయ్య దంపతుల చెందిన ఇల్లు పాక్షికంగా కూలిపోయింది, కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది,ఎప్పటిలాగే కూలి పనులకు వెళ్లిన భార్య భర్తలు తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇల్లు కూలిందని బోరున విలపించారు, ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు, నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని మరియు ఉండడానికి ఇల్లు లేక నిర్వాసిలైనా మల్లమ్మ బీరయ్య దంపతులను గ్రామపంచాయతీ భవనంలోకి టాక్టర్ ద్వారా తీసుకెళ్లి ధైర్యం చెప్పి పునరావాసం కల్పించిన గ్రామ సర్పంచి కాంతమ్మను మరియు రైతు సమన్వయ కమిటీ సభ్యులు రజినీకాంత్ కారోబార్ పవన్ గ్రామస్తులు పలువురు అభినందించారు

## ఒకే పోలింగ్ కేంద్రంలోకి వచ్చే విధంగా జాబితా రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



ఆసిఫాబాద్ జిల్లా జూలై 28 (ప్రజాపాలన, ప్రతినిధి ) : ఒకే చిరునామా, ఒకే కుటుంబంలోని అర్హత కలిగిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆర్డి ఓ రాజేశ్వర్ తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా పారదర్శకంగా తయారు చేయాలని, ఒకే చిరునామాలో, ఒకే కుటుంబంలోని అర్హత కలిగిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా ఓటరు జాబితా రూపొందించాలని, ఇందు కొరకు ఫారం 8 ద్వారా దరఖాస్తులు స్వీకరించి మార్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 18 సం,లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి అధికారులకు సహకరించాలని తెలిపారు. 1300 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలకు సమీపంలో అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తగు సూచనలు సలహాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల తహసిల్దార్లు, డి.టి. లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3 నుంచి అసెంబ్లీ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

దాదాపు 40 నుంచి 50 అంశాల మీద రాష్ట్ర కేబినెట్ చర్చించనున్నది. ఇందులో భాగంగా..భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో సంభవించిన వరదలు, ప్రభుత్వ చర్యలపై కేబినెట్ సమీక్షించనున్నది. రాష్ట్రంలో వ్యవసాయ సాగు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో.. అకాల వర్షాల వల్ల వ్యవసాయ రంగంలో తలెత్తిన పరిస్థితులను అంచనా వేస్తూ అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాలపై కేబినెట్ చర్చించనున్నది.రాష్ట్రంలో ఉధృతంగా కురిసిన వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లి రోడ్లు తెగిపోవడం, రవాణా మార్గాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయనున్నది. అందుకు యుద్ధప్రాతిపదికన రోడ్లను తిరిగి పునరుద్ధరించడం కోసం చేపట్టనున్న చర్యలపై కేబినెట్ చర్చించనున్నది. అదే సందర్భంలో..ఆర్టీసీ సంస్థకు సంబంధించిన అంశాలపై కేబినెట్ చర్చించనున్నది. ఆర్టీసీ ఉద్యోగులకు జీతభత్యాల పెంపు తదితర అంశాలపై చర్చించి కేబినెట్ తగు నిర్ణయం తీసుకోనున్నది.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
NEWS IS RIGHT

సంపాదకీయం

శనివారం 29, జులై 2023

## మన జన కథలో అసలు కథేంటి !

ఉమ్మడి పౌరస్మృతిపై పుంఖానుపుంఖంగా వ్యాఖ్యానాలు, విశ్లేషణలు వస్తున్నాయి. స్త్రీపురుష సమానత్వాన్ని ఏ కోశానా ఆమోదించని వాళ్లు కూడా దాని గురించి చాలా చర్చలు చేస్తున్నారు. ప్రపంచంలోని ఏ దేశం నుంచి మనం నేర్చుకోవాల్సింది ఏదీ లేదనీ రాజకీయాలు నడిపేవారు ఉమ్మడి పౌరస్మృతి కోసం పోరాడుతున్న ఛాంపియన్లుగా ముందు వరుసలో నిలబడ్డారు. ప్రజాస్వామ్యం దగ్గరి నుంచి పర్యావరణ పరిరక్షణ వరకూ అన్నిటికీ మనమే ఆదిగురువులుగా భావించటం ఇటీవల ఎక్కువైపోయింది. స్వీయప్రేమ ఉండటంలో తప్పులేదు. తన వ్యక్తిత్వం, చాకచక్యం, నేర్పరితనం, అస్తిత్వంపై ఒక విలువను ఆపాదించుకోకుండా మనిషి జీవించలేడు. బతుకు బండిని లాగలేడు. దేశానికీ ఇదే వర్తిస్తుంది. స్వీయప్రేమ ఒక పరిధి దాటి యుక్తాయుక్త విచక్షణను కోల్పోతే పరద్వేషమే జీవితానికి పరమార్థంగా మారుతుంది. ఆ ద్వేష భావనే అనేక రూపాల్లో చెలరేగి ఇప్పుడు చాలా విషయాలపై మన అవగాహనను మసకబార్చుతోంది. వివాహ హక్కులు, ఆస్తుల పంపకం, దత్తత విషయాల్లో మత ప్రసక్తి లేని ఉమ్మడి పౌరస్మృతిని తీసుకురావటం ఒక ఆదర్శం. అది నెరవేరాలంటే లౌకిక, ఆధునిక దృక్పథంతో అన్నిటిపై ఆలోచనలు చేయాలి. దేశవిదేశీ సంస్కృతుల్లోని మంచిని స్వీకరించే గుణం ఉండాలి. చెడును ఖండించే సంసిద్ధతను కనపరచాలి. అంతకంటే ముఖ్యంగా నిర్హేతుక అపోహలు తొలగిపోవాలి. ఉమ్మడి పౌరస్మృతిని కోరుకునే రాజకీయపార్టీలు అవసరార్థం చేసే సమర్థనలు ఎన్నైనా ఉండొచ్చు. రాజ్యాంగ విలువలు, ఆదేశాలు పేరుతో వాటిని ఎరువు తెచ్చుకోనూవచ్చు. కానీ కొన్నేళ్లుగా అవే పార్టీలు చేస్తున్న ప్రచారంతో ప్రజల్లో నెలకొన్న అపోహలు అసలు విషయాన్ని అర్థం చేసుకోకుండా చేస్తున్నాయి. ముస్లింలలో అనేకులు నలుగురు భార్యలతో కాపురం చేస్తూ జనాభాను విపరీతంగా పెంచేస్తున్నారనే అపోహ సాధారణ ప్రజలు ఎంతో కొంత నమ్మే స్థాయికి వెళ్లిపోయింది. తమకు లేని ఈ హక్కు ముస్లింలకు ఎందుకుండాలని ప్రశ్నించటం సాధారణమైంది. లోకానుభవాన్ని తోసిపుచ్చే స్థాయికి అపోహ చేరుకుంది. ఒక ముస్లిం నలుగురిని వివాహమాడి పదిమంది పిల్లలను పొందటం విపరీతమని కాసేపు అనుకుందాం. ఇదొక్కటే సమాజంలో ముస్లిం జనాభాను అసహజంగా పెంచేస్తుందా? నిశితంగా చూస్తే ఈ తర్కంలో డొల్లతనం కనపడుతుంది. ఆ నలుగురు మహిళలూ ఒక వ్యక్తిని గాక విడివిడిగా నలుగురు పురుషులను పెళ్లాడినా పుట్టే పిల్లల సంఖ్యలో పెద్ద తేడా ఉండదు. బహుభార్యాత్వం అధిక జనాభాకు కారణమనే విషయం ఇంతవరకూ ఎక్కడా నిర్ధారణ కాలేదు. స్త్రీపురుష నిష్పత్తి రీత్యా ఒక పురుషుడికి ఒక స్త్రీ లభించటమే ప్రకృతి నియమంగా ఉంది. అది గతి తప్పటం వల్లే ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయి. లింగ నిర్ధారణ పరీక్షలపై నిషేధం ఉన్నా ప్రతి 1000 మంది పురుషులకు 1000 మహిళలు ఉండని పరిస్థితి ఇప్పటికీ ఎన్నో చోట్ల నెలకొంది. 1921లో 1047 పురుషులకు 1000 మంది స్త్రీలు ఉన్నారు. 2016 నాటికి ఆ అంతరం పెరిగి 1047 కాస్తా 1061 అయింది. బహుభార్యాత్వం, బహుభర్తృత్వం చెదురుమదురుగా చరిత్ర పొడవునా కొన్ని వర్గాల్లో, తెగల్లో ఉంది. ఏ దేశమూ ఇందుకు మినహాయింపు కాదు. ముస్లింల జనాభా పెరగటానికి బహుభార్యాత్వం నిజంగానే కారణమవుతోందా? మతం ఆమోదించినంత మాత్రాన బహుభార్యాత్వాన్ని ఎంతమంది గతంలో ఆచరించారు? ఇప్పుడు ఎంతమంది దాన్ని పాటిస్తున్నారు? హిందువుల్లో బహుభార్యాత్వం ఒకనాడు లేదా? ఇప్పటికీ లేదని చెప్పగలమా? మతామోదం ఉన్న విషయాలన్నీ సమాజంలో తూచ తప్పకుండా అమలయ్యాయని చెప్పలేం. హిందూ సంప్రదాయంలో ధర్మ, అర్థ, కామ, మోక్షాలకు సమానస్థానముంది. ఏనాడూ దాన్ని అన్ని వర్గాలు గ్రంథాలు సూచించినట్లు ఆచరించలేదు. మత గ్రంథాలన్నీ ఇలా రాయాలి.. ఇలా రాయొద్దని నిర్దేశించే కఠిన వ్యాకరణ సూత్రాల్లాంటివి. సజీవ భాషా ప్రయోగంలో ఆ సూత్రాలను పట్టించుకోవటం తక్కువ. చిన్నయ్యసూరి నిర్దేశించినట్లుగా మన తెలుగు వాడకం ఉందా? గ్రంథాలు బోధించే మత సంప్రదాయాలది అదే స్థితి. ఆచరణలో అవి ఎంతమేరకు అమలయ్యాయో నిగ్గుతేల్చటం చరిత్రకారులకు ఎప్పుడూ సవాలే. మన దేశ జనాభా చరిత్రను శోధిస్తే దాని చుట్టూ నెలకొన్న అనేక అపోహలు తొలగిపోతాయి. 'ఎ పాపులేషన్ హిస్టరీ ఆఫ్ ఇండియా' పుస్తకం అందుకు తోడ్పడుతుంది. టిమ్ డైసన్ అనే జనాభా శాస్త్రవేత్త దీన్ని రాశారు. ప్రతిష్ఠాత్మక లండన్ స్కూల్ ఆఫ్ ఇకానమిక్స్‌లో డైసన్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. వేల ఏళ్ల క్రితం మన జనాభా వందల సంఖ్యతో మొదలై 2016 నాటికి 132.7 కోట్లకు చేరటానికి వెనకున్న కారణాలను సమగ్రంగా వివరించారు. ఏఏ కాలాల్లో మన జనాభా ఎంత ఉండేది? జనన, మరణాల రేటెంత? ఉత్తరాదికి, దక్షిణాదికి జనాభా పరంగా తేడాలు ఎప్పటి నుంచి మొదలయ్యాయి? బ్రిటిషు పాలనకు ముందు పట్టణీకరణ దేశంలో ఎంత ఉండేది? జనాభా ఎదుగుదల ఏ కాలాల్లో స్తంభించింది? రోగాలు, సాంక్రమిక వ్యాధులు, ప్లేగు, కలరా, ఫ్లూ జ్వరాలు ఎప్పుడెప్పుడు విరుచుకుపడ్డాయి? ఇట్లాంటి ఎన్నో ప్రశ్నలకు విపులమైన సమాచారం ఇచ్చారు. ముస్లిం మహిళల అధిక సంతాన సాఫల్యతపై (స్త్రీ కనగలిగే పిల్లల సగటు సంఖ్య) చాలా ప్రచారం జరుగుతోంది. ముస్లింలు గణనీయంగా ఉన్న రాష్ట్రాలను ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఈ ప్రచారంలో వాస్తవమెంతో తేలిపోతుంది. కేరళ (26.56%), పశ్చిమ బెంగాల్ (27.01%), అసాం (34.22%), జమ్మూకశ్మీర్ (68.31%) రాష్ట్రాల్లో ముస్లిం జనాభా నాలుగో వంతును దాటింది. 1971 నాటికి కేరళ, పశ్చిమ బెంగాల్, అసాంలో సాఫల్య రేటు 4, 4.1, 5.2గా నమోదైంది. 90 శాతం హిందూ జనాభా ఉన్న హర్యానాతో ఈ అంకెలను పోల్చి చూద్దాం. అక్కడ సాఫల్య రేటు అప్పటికి 6.6 ఉంది. రాజస్థాన్‌లో 1971 నాటికి ముస్లిం జనాభా ఏడు శాతం. సాఫల్య రేటు మాత్రం 5.8 ఉంది. ఇక ఉత్తరప్రదేశ్‌లో 6.5గా, గుజరాత్‌లో 5.4గా నమోదైంది. జమ్ముకశ్మీర్‌ను చూసినా సాఫల్య రేటుని మతం ప్రభావితం చేయటం లేదని చెప్పొచ్చు. కుటుంబ ఆరోగ్య సర్వే తాజా సమాచారం ప్రకారం అక్కడ సాఫల్య రేటు 1.41 మాత్రమే ఉంది. అంటే కేరళ కంటే తక్కువ. 2011 జనాభా లెక్కల ప్రకారం కేరళ, బెంగాల్, అసాంలో సాఫల్య రేటు మరింత తగ్గి 1.8, 1.7, 2.4 గా నమోదైంది. హిందూత్వ రాజకీయాలు బలంగా ఉన్న రాజస్థాన్ (3.0), ఉత్తరప్రదేశ్ (3.4), మధ్యప్రదేశ్ (3.1), బిహార్ (3.6)లో సాఫల్యరేటు ఇంకా ఎక్కువగానే ఉంది. మతం ఒక్కటే సాఫల్య రేటును ఖాయం చేయదనటానికి గుజరాత్, మహారాష్ట్రలను ఉదాహరణలుగా చూడొచ్చు. 9.67 శాతం ముస్లింలు ఉన్న గుజరాత్‌లో అది 2.4గా ఉంటే 11.54 శాతం ముస్లింలున్న మహారాష్ట్రలో అది 1.8 మాత్రమే. సాఫల్యరేటుని ప్రభావితం చేయటంలో చదువు, ఆర్థిక స్థితిగతులు, ఆధునిక భావాలు, ఆరోగ్య అవగాహన లాంటి చాలా అంశాలు దోహదం చేస్తాయి. వీటి ప్రభావం దేశమంతా ఒకేలా లేదు. ప్రస్తుతం దేశంలో సంతాన సాఫల్యత 2.02కి వచ్చేసింది. ముస్లింలలో కూడా వేగంగా తగ్గుతూ అది 2.3కి చేరింది. త్వరలో చేపట్టబోయే జనాభా లెక్కల్లో ఈ తగ్గుదల మరింతగా కనిపించే అవకాశం ఉంది.

# దేశాన్ని నగ్నంగా నడిపించిన వారు మన పాలకులా ?

కుకీ మహిళల్ని నగ్నంగా ఊరేగించిన అమానుష సంఘటన 2023 మే 4న జరిగితే, జులై 20న 78 రోజుల తర్వాత ఒకరిని అరెస్టు చేశారు. దేశ పరిపాలనా వ్యవస్థ పని తీరును ఇది ప్రతిఫలిస్తుంది. నిజానికి సీన్‌లో కనిపించేవారు దోషులే అయినా, వారిని ఉసిగొల్పిన పెద్దదోషులు వేరే ఉన్నారు. నోర్లు విప్పకుండా, నిర్లిప్తంగా ఘోరాలు జరగడానికి సహకరించిన రాష్ట్ర – కేంద్ర నాయకులే అసలు దోషులు! స్వతంత్ర భారతదేశంలో తొలిసారి జరిగిన ఈ సంఘటన, కేంద్ర, రాష్ట్ర నాయకత్వాన్ని అంటే డబుల్ ఇంజన్ సర్కార్‌ని ప్రశ్నించింది. బిజెపి పూర్తి మెజార్టీతో అధికారం చేపట్టినప్పటి నుండి దేశంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రజాస్వామ్య సంస్కృతిని ధ్వంసం చేస్తూ, హిందుత్వ సంస్కృతిని ప్రాచుర్యంలోకి తేవడంతో – దేశంలో మైనార్టీలకు భద్రత లేకుండా పోయింది. అంతే కాదు, అధికారంలో ఉన్నవారే అల్లర్లకు ఆజ్యం పోస్తున్నప్పుడు, మెజార్టీగా ఉన్న హిందువులకు కూడా రక్షణ లేకుండా పోయింది. అల్లర్లు మొదలయ్యాయంటే, అవి ఎటునుండి ఏ మలుపు తీసుకుంటాయో తెలియదు. అల్లర్లలో చిక్కుకున్న వారు ఏ మతస్థులైనా కావొచ్చు కదా? కొన్ని నెలలుగా మణిపూర్ మండిపోతుంటే ఈ దేశ ప్రధాని ఒక చిన్న మాట మాట్లాడలేదు. ఈ విషయంపై ప్రముఖ జర్నలిస్ట్ కరణ్ థాపర్ ఏమన్నారో చూడండి... "టర్కీ భూకంపానికి మన ప్రధాని స్పందించి ట్వీట్ చేస్తారు. గుజరాత్ తుపాన్ గురించి 'మన్‌కి బాత్'లో ప్రస్తావిస్తారు. కాని, మణిపూర్‌లో కొన్ని నెలలుగా జరుగుతున్న మారణకాండ గురించి ఎక్కడా ఏమీ స్పందించరు. అంటే ఈ దేశం ఏమి అర్థం చేసుకోవాలి? 1. ఆయనకు ఈ విషయం తెలియకపోవచ్చు. 2. విషయమంతా తెలిసినా, దాన్ని గుర్తించడానికి, వాటిపై స్పందించడానికి బాహుశా ఆయనకు ఆసక్తి లేకపోవచ్చు" అని! మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న హింసకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మద్దతు ఇస్తున్నాయని ఆరోపిస్తూ మిజోరమ్ బిజెపి ఉపాధ్యక్షుడు ఆర్. వన్‌రామ్ ఛూ ఆంగా తన పదవితో పాటు బిజెపి పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇంఫాల్‌ను సందర్శించారు కానీ, రాష్ట్రంలో చర్చి భవనాలను తగులబెట్టడాన్ని ఆయన తప్పు పట్టలేదు. చర్చిలను తగలబెడుతూ ఉంటే కేంద్ర ప్రభుత్వం ఖండించకపోవడం – భరించలేని బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు రాజీనామా చేసి బయటికి వెళ్ళిపోయాడు. పార్టీ ముఖ్యం కాదు, మానవత్వానికి ప్రాధాన్యమివ్వడం ముఖ్యం! అనుకుని ఉంటారు, వన్‌రామ్ ఛూ ఆంగా. ఉత్తర భారతదేశం వరదల్లో కొట్టుకుపోతూ ఉంటే, ఢిల్లీ ఎర్రకోట చుట్టూ నీళ్ళు నిలిస్తే, గాంధీ సమాధి సైతం నీట మునిగితే – దగ్గరుండి కాపలాదారు చూస్కోవాలి కదా? దేనికి ముందు ప్రాధాన్యత ఇవ్వాలి? దేనికి తరువాత ఇవ్వొచ్చు అనేది చూస్కోవాలి కదా? ఏదో అర్జంటు పని ఉన్నట్టు భారత ప్రధాని ఫ్రాన్స్‌కు వెళ్ళిపోతాడా? ఎక్కడికి వెళ్ళినా కొనుగోళ్ళకే కదా? అవి తరువాతైనా చేసుకోవచ్చు కదా? సరే ఇది అలా ఉండనిద్దాం! ఈ హిందుత్వ వాదులు ఏం కోరుకుంటున్నారూ? అంటే... భారత రాజ్యాంగం ప్రకారం అన్ని మతాలవారు




సమానమే కానీ, అధిక సంఖ్యాకులుగా ఉన్న హిందువులకు సమాజంలో అగ్రస్థానం దక్కాలి. వారే మొదటి స్థాయి పౌరులు. ఇక మిగతా వారంతా నోరెత్తకుండా రెండో స్థాయి పౌరులుగా పడి ఉండాలి. అంతే! ఆ కుట్రలో భాగంగానే, మిగతావారిని హిందువుల నుండి విడగొట్టి – చూపడానికే వారసత్వ చట్టాలు తెచ్చారు. దేశవ్యాప్తంగా వందల షహీన్‌బాగ్‌లు వెలిసి కేంద్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా నిరసించాయి. రైతు వ్యతిరేక చట్టాల్ని రైతులు తిప్పికొట్టిన విషయం కూడా మనం మరవకూడదు. ఎన్ని పరాభవాలు, పరాజయాలు ఎదురైనా మూరు?లు తమ పట్టుదలను వదలరు. అందుకు తాజా ఉదాహరణ యూనిఫాం సివిల్‌కోడ్. మతము – సంస్కృతి– దేశభక్తి అన్నింటినీ కలిపి దేశాన్ని 'హిందూ రాష్ట్ర'గా మార్చేయాలని ప్రభుత్వానికి వెనక ఉన్న ఆర్ఎస్ఎస్ పథకాలు రచిస్తోంది. అరవై ఏళ్ళుగా గత ప్రభుత్వం చేసిందీ? అని మోడీ తరచూ తన ప్రసంగాల్లో ప్రశ్నిస్తుంటారు. గత ప్రభుత్వాలు అరవైయేళ్లుగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ వస్తున్నాయని చెప్పడానికి మోడీజీయే ఒక పెద్ద ఉదాహరణ! ఒక రుజువు!! చదువుకోకపోయినా, రైల్వే స్టేషన్‌లో చారు అమ్ముకుని బతికినా, భిన్నమైన ఆలోచనా ధోరణి గలవాడైనా... ఈ దేశ ప్రజలు అతన్ని ప్రధానిని చేశారు కదా? ప్రజాస్వామ్యంటే అదే... గత పాలకులు నిరంకుశులైతే మోడీ ప్రధాని అయ్యేవాడే కాదు. ముందు ఆ విషయం గ్రహించుకుంటే బావుండేది. అయినా ఆ స్థానానికి ఉన్న విలువను కాపాడలేక, ప్రపంచ దేశాల ముందు నవ్వులపాలు కావడం ఆయన తప్పిదం!! అధికారంలో ఉన్నవారు ఎప్పుడైనా తామేం చేస్తున్నామని ఆత్మావలోకనం చేసుకోవడం మంచిది. ఏ ప్రభుత్వం ఏం చేసింది? ఏం చేయలేదూ? అన్నది ప్రజలు బేరీజు వేసుకుంటారు. అది వారి పని– నాయకులు తమ బాధ్యతల్ని తాము నిర్వహించుకుంటూ ఉంటే, ఇతరులను ప్రశ్నించొచ్చు. ఢిల్లీ పార్లమెంట్ సమావేశాలు (జులై 2023) ఎగ్గొట్టి కేంద్ర సహాయమంత్రి వచ్చి హైదరాబాదులో రోడ్డుమీద భైఠాయిస్తాడు. తను వెంటనే బాటసింగారం డబుల్ బెడ్‌రూంలు చూడాలంటాడు. పార్లమెంట్ సమావేశాలు ఎగ్గొట్టి రావడం గొప్ప బాధ్యతగల పనా? ఎప్పుడు ఎక్కడ ఏ పని చేయాలో కనీస పరిజ్ఞానం కేంద్ర మంత్రులకే లేకపోతే ఎలా ? ఇది రాస్తున్న సమయానికి 2023 జులై 20న అన్ని టెలివిజన్ చానళ్ళలో ముగ్గురు మణిపూర్ కుకీ జాతి స్త్రీలను నగంగా వీధుల్లో నడిపించిన వీడియో కనిపించింది. కలవరపడ్డ దేశ ప్రజలు తల దించుకున్నారు. మతోన్మాదం నీడన జరిగిన రాజకీయాన్ని ఈసడించుకున్నారు. జాతీయ పతాకం అవనతమైనట్లయ్యింది. దేశం ప్రాభవం కోల్పోయింది. అంతకు ముందు రెండున్నర నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండకు ఈ పరేడ్ ఒక కొనసాగింపు. నగంగా నడిపించిన ఆ ముగ్గురు స్త్రీలలో ఒకరి భర్త సైనికుడు. దేశాన్ని రక్షించిన తను, తన భార్యను, తన గ్రామస్తుల్ని రక్షించుకోలేక పోయానని వాపోయాడు. భోరున విలపించాడు. ఆ ఏడుపు అతనొక్కడిదే కాదు, ఈ దేశంలో మనసున్న మనుషులందరిదీ... ఆ విషయాన్ని సుప్రీంకోర్టు వెంటనే సుమోటాగా స్వీకరించింది. మతాలవారీగా కులాలవారీగా ప్రజల్ని విభజించి, స్త్రీ శరీరాలను పావులుగా వాడుకునే దుష్ట రాజకీయాల్ని కేంద్ర ప్రభుత్వం అదుపులో పెట్టుకోలేకపో యింది. దేశ ప్రజల ముందు నిస్సిగ్గుగా బయటపడింది. 'ఇండియా'గా ఐక్యమైన విపక్షాలన్నీ మణిపూర్ వైఫల్యానికి దేశ ప్రధాని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి. పార్లమెంటు సమావేశాల తొలి రోజునే మణిపూర్ మారణహోమం గురించి చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టాయి.

కుకీ మహిళల్ని నగంగా ఊరేగించిన అమానుష సంఘటన 2023 మే 4న జరిగితే, జులై 20న 78 రోజుల తర్వాత ఒకరిని అరెస్టు చేశారు. దేశ పరిపాలనా వ్యవస్థ పని తీరును ఇది ప్రతిఫలిస్తుంది. నిజానికి సీన్‌లో కనిపించేవారు దోషులే అయినా, వారిని ఉసిగొల్పిన పెద్దదోషులు వేరే ఉన్నారు. నోర్లు విప్పకుండా, నిర్లిప్తంగా ఘోరాలు జరగడానికి సహకరించిన రాష్ట్ర – కేంద్ర నాయకులే అసలు దోషులు! స్వతంత్ర భారతదేశంలో తొలిసారి జరిగిన ఈ సంఘటన, కేంద్ర, రాష్ట్ర నాయకత్వాన్ని అంటే డబుల్ ఇంజన్ సర్కార్‌ని ప్రశ్నించింది. వారి మెదళ్ళ లోని అనాగరికతకు అద్దం పట్టింది. మణిపూర్ జనాభాలో 54 శాతానికి పైగా ఉన్న మైతీ కులస్థులకు కుకీ, నాగ గిరిజన తెగలకూ మధ్య బిజెపి తన రాజకీయ లబ్ధి కోసం చిచ్చుపెట్టింది. గిరిజన చట్టాలను అతిక్రమించి మైతీలను గిరిజనులుగా మార్చడానికి బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయి. కుకీ, నాగ తెగలు ప్రతిఘటించాయి. ఈ గిరిజన తెగల వారు క్రిస్టియన్లు. అందువల్ల మతోన్మాదులు ప్రభుత్వాల అండతో వారి ఇళ్లు, చర్చిలు ధ్వంసం చేశారు. వందల మందిని చంపేశారు. స్త్రీలపై అత్యాచారాలు చేశారు. రెండున్నర నెలలుగా అక్కడ మారణహోమం జరుగుతున్నా, రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాని, కేంద్ర హోంమంత్రి అందరికందరూ మౌనం వహించారు. అదుపు చేయడానికి ప్రయత్నించలేదు. అంతా అయిపోయాక దేశ ప్రధాని విభ్రాంతిని వ్యక్తం చేశారు. తన ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చి, ఒక రాజకీయ ప్రకటన చేశారు. దాన్ని మించిన అవివేకపు ప్రకటన మరొకటి ఉండదని దేశ ప్రజలు ఉడికిపోయారు. నిజాయితీగల మనుషులైతే నాయకులంతా రాజీనామాలివ్వాలి. మోడీజీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ గాయమైంది. ప్రధానిగా ఉన్నప్పుడు మణిపూర్ మండిపోయింది. ఎన్ని తప్పులు క్షమించినా, దేశ ప్రజలు బిజెపి ప్రభుత్వం చేసిన ఈ రెండు తప్పుల్ని ఎప్పటికీ క్షమించరు. మణిపూర్‌లో మహిళల శరీరాలు రాజకీయ రణాలకు యుద్ధభూములయ్యాయి. అయినా అధికార పార్టీలో ఉన్న మహిళలు ఎవరూ గొంతెత్తలేదు. అన్యాయాన్ని నిరసించలేదు. మానవీయ విలువల్ని తొక్కిపెట్టే రాజకీయాలు ఇంత నీచంగా ఉంటాయా? చివరిగా : తమలో నుంచి మానవత్వం, నిజాయితీగల నాయకుల్ని ఈ దేశ ప్రజల ఎప్పుడు తయారు చేసుకుంటారూ? ఈ చీకటి పాలనను ఎప్పుడు అంతం చేసుకుంటారూ ?

# కవి అంటేనే దేశం

అతని వాక్కులో
కడలి అలల సవ్వడి ఉంది
కవి కదా!
సూర్యుడికే అమ్మై
ఓహో వేకువ గీతం ఆలపిస్తూ..
కొత్త సృష్టికి ఊపిరి పోస్తూ..
కాలానికి చలనం నేర్పుతూ..
చలనమే ప్రకృతి సౌందర్యమంటూ
నీటి పరిమళమై
మట్టి రాగమై
మలయ మారుత వేగమై
అగ్నిపూల ప్రవాహమై
అక్షరానికి ధైర్యాన్ని
ఆయుధంగా ఇచ్చినవాడు
మనిషిని మహోన్నతంగా
ప్రేమించినవాడు
ప్రేమించడాన్ని గొప్ప కవిత్వంగా
మలుచుకున్న వాడు
ప్రేమే మానవ సంబంధాల
వెలుగని నమ్మినవాడు
అతడు దేశాన్ని ప్రేమించాడు
ప్రజలను ప్రేమించాడు
సమానత్వాన్ని, మానవత్వాన్ని
ప్రేమించాడు
ప్రశ్నను ప్రేమించాడు
పోరాటాన్ని ప్రేమించాడు
జ్ఞానాన్ని ప్రేమించాడు
అణచివేతల ద్వేషించాడు
అంటరానితనాన్ని ద్వేషించాడు
అవమానాలను ద్వేషించాడు
అసమానతలను ద్వేషించాడు
వివక్షతల్ని ద్వేషించాడు
బానిసత్వాన్ని ద్వేషించాడు
స్తబ్దతను ద్వేషించాడు
మూఢాంధకారపు అబద్ధాలను ద్వేషించాడు
చలనాన్ని ప్రేమించాడు
గుణాత్మక మార్పును ప్రేమించాడు
అమ్మను ప్రేమించిన వాడు కదా!
భూమి భాషను ప్రేమించినవాడు కదా!
ఒక మహోన్నత సామాజిక విప్లవాన్ని
ప్రేమించాడు
అక్షర శ్రామికుడు
విశ్వ ప్రేమికుడు
బహుముఖ ప్రజ్ఞావంతుడు
అతని ముందు కాలమే
క్రమశిక్షణగా కదులుతుంది
అతని అక్షరాలు
ఆకాశ నక్షత్రాలు
విశ్వ చలన సూత్రాలు
కులం పునాదులు పెకలించే
ప్రత్యామ్నాయ దీపాలు
ఆత్మగౌరవ యుగాన్ని నిర్మించి
ఈ దేశం మాదని
ఈ అసమానతల దేశానికి
ఈ అణచివేతల సమాజానికి
సవాలుగా నిలిచిన
చారిత్రక యోధుడు
భారతదేశ పునరుజ్జీవనోద్యమ
సైనిక కవాతు అతడు
బౌద్ధ భారత నిర్మాణానికి
నీలిపతాకై నవాడు
జీవించడమే,
మనిషిని బతికించడమే
అన్నింటికంటే గొప్ప
ఘనకార్యమని
మనిషి ఈ దేశానికి వెలుగు
కావాలంటున్నవాడు
మానవతా దర్శనమే
సామాజిక ఔషధమని



చరిత్ర గతిని మలుపు
తిప్పగల నిర్మాత
మానవుడేనని,
మానవ జీవితమే
ప్రాకృతిక జ్వలనమని,
ప్రేమే జీవన సౌరభానికి
మూలసూత్రం అంటున్న
మానవ సంబంధాల కవి
ప్రకృతి కవి
కళాతత్వ సౌందర్య కవి
అమ్మ కవి
కవిఅంటేనే దేశం
అతడు యుగ కవి
విశ్వకవి
అతడే మన అభినవ అంబేద్కర్ డాక్టర్
కత్తి పద్మారావు

**శిఖా – ఆకాష్**
**9381522247**

# అత్యధికంగా ఇందిరపై అవిశ్వాసాలు..

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియాలోను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. మోదీ ప్రభుత్వం వైఫల్యం వల్లే మణిపూర్ రగులుతుందన్నది విపక్షాల ఆరోపణల సారాంశం. జులై 20న పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కాగా.. ప్రతీ రోజుల సమావేశాలు విపక్షాలు అడ్డుకుంటూనే వున్నాయి. చర్చకు సిద్ధమని అధికార పక్షం చెబుతున్నా.. తాను సూచించిన సెక్షన్ల కిందే మణిపూర్ అంశాన్ని చర్చించాలని పట్టుబడుతున్నాయి. పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకుంటూనే వున్నాయి. పార్లమెంటు వెలుపల మోదీ మణిపూర్ అంశంపై ప్రకటన చేసినా విపక్షాలు మాత్రం నెమ్మదించడం లేదు. దరిమిలా పార్లమెంటు ఒక్క రోజు కూడా నార్మల్‌గా భేటీ కాలేదు. ప్రతిష్టంబన కొనసాగుతున్న నేపథ్యంలోనే విపక్షాలు వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నాయి. మోదీ సర్కార్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాలని నిర్ణయించాయి. అనుకున్నదే తడవుగా అవిశ్వసాన్ని ప్రతిపాదించాయి. అయితే, ఇపుడు బంతి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కోర్టులో వుంది. విపక్షాలిచ్చిన అవిశ్వాస తీర్మానంపై ఎప్పుడు చర్చ చేపట్టాలనేది స్పీకర్ నిర్ణయించాలి. ఆయన ఓ ప్రకటన చేసిన తర్వాత లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ మొదలవుతుంది. అయితే, అవిశ్వాస తీర్మానంపై మాట్లాడే ఎంపీలు.. అన్ని రకాల అంశాలను ప్రస్తావించవచ్చు. ఈ క్రమంలో అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగే సందర్భంలో లోక్‌సభ సమావేశాలు రసవత్తరంగా మారడం మాత్రం ఖాయం.

**అత్యధిక అవిశ్వాసాలు ఇందిరపైనే**

ఇక దేశంలో అవిశ్వాస తీర్మానాల ప్రస్తావన ఇపుడు జోరందుకుంది. స్వాతంత్ర భారత చరిత్రలో లోక్‌సభలో ఇప్పటిదాకా 27 సార్లు అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టారు. అయితే వాటిలో ఒక్కటంటే ఒక్కటి కూడా నెగ్గలేదు. వాటి కారణంగా ఒక్కసారి కూడా కేంద్రంలో ప్రభుత్వం దిగిపోవాల్సిన పరిస్థితి రాలేదు. అయితే ప్రభుత్వమే కోరి తెచ్చుకునే విశ్వాస పరీక్షల్లో మాత్రం కనీసం మూడుసార్లు ప్రభుత్వాలు పడిపోయినట్టు తెలుస్తోంది. సుదీర్ఘ కాలం ప్రధానిగా కొనసాగిన ఇందిరా గాంధీ ప్రభుత్వంపై అత్యధికంగా ఏకంగా 15 సార్లు అవిశ్వాస తీర్మానాల ప్రతిపాదన జరిగింది. ఇందిరా గాంధీపై మొట్టమొదటి అవిశ్వాస తీర్మానాన్ని 1966లో ఆమె ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజులకే కమ్యూనిస్టు దిగ్గజం హీరేంద్రనాథ్ ముఖర్జీ ప్రవేశపెట్టారు. కేవలం 61 మంది ఎంపీలే ముఖర్జీ అవిశ్వాస తీర్మానానికి మద్దతిచ్చారు. 270 మంది ఎంపీలు దానిని వ్యతిరేకించారు. అయితే ఆ తర్వాత కొన్ని రోజులకే అదే సంవత్సరం 1966లోనే ఇందిరపై రెండో అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకొచ్చింది. ఆ తర్వాత 1967, 1968, 1969, 1970, 1973, 1974, 1975 సంవత్సరాలలో కూడా ఇందిరపై అవిశ్వాస తీర్మానాలు ప్రతిపాదనకొచ్చాయి. కాగా వీటిలో 1968, 1974, 1975 సంవత్సరాలలో రెండేసి మార్లు అవిశ్వాస ఆయుధాన్ని ప్రయోగించాయి ఆనాటి విపక్షాలు. మళ్ళీ 1976, 1978, 1981, 1982ల్లో ఇందిర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఇందులో 1976లో ఇందిరా గాంధీ ప్రభుత్వంపై బీజేపీ దిగ్గజ నేత, మాజీ ప్రధాని, ఆనాటి జనసంఘ్ నేత అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రవేశపెట్టారు. వాజ్ పేయి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి ఏకంగా 162 మంది ఎంపీలు మద్దతిచ్చారు కూడా. దేశచరిత్రలో విపక్షాలు ప్రతిపాదించిన ఓ అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా వచ్చిన అత్యధిక ఓట్లు ఇవే కావడం విశేషం. 257 మంది వాజ్ పేయి తీర్మానాన్ని వ్యతిరేకంచడంతో అవిశ్వాసం వీగిపోయింది. అయితే 1975 నాటి ఎమర్జెన్సీని దేశంలో చాలా పార్టీలు వ్యతిరేకించడం వల్లనే 1976లో వాజ్ పేయి ప్రవేశపెట్టిన తీర్మానానికి అనుకూలంగా పెద్ద సంఖ్యలో ఎంపీలు ఓటేశారు.

**మోదీపై ఇది రెండోది**

స్వాతంత్ర భారత చరిత్రలో మొట్టమొదటి అవిశ్వాస తీర్మానం 1963లో లోక్‌సభ ముందుకొచ్చింది. ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు వ్యతిరేకంగా ఆయన సొంత పార్టీ కాంగ్రెస్‌కే చెందిన ఆచార్య కృపలానీ దీన్ని ప్రవేశపెట్టడం విశేషం. 1962లో చైనాతో యుద్ధంలో ఓటమి పాలైన వెంటనే కృపలానీ నెహ్రూ ప్రభుత్వంపై అవిశ్వాసాన్ని ప్రతిపాదించారు. దీనిపై సభలో 4 రోజుల పాటు 20 గంటలకు పైగా చర్చ జరిగింది. కేవలం 62 మంది ఎంపీలు మాత్రమే కృపలానీ తీర్మానాన్ని సమర్థించారు. 347 మంది వ్యతిరేకించడంతో చివరికి తీర్మానం వీగిపోయింది. లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వంపై 1964లో ఎన్‌సీ ఛటర్జీ, 1965లో ఎస్.ఎన్.ద్వివేది, స్వతంత్ర పార్టీ ఎంపీ ఎం.ఆర్.మసానీ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 1979లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నాటి ప్రధాని మొరార్జీ దేశాయ్ రాజీనామాకు దారితీసింది. తీర్మానంపై ఓటింగ్ జరగక చర్చ అసంపూర్తిగా మిగిలిపోయిన సందర్భంలో మొరార్జీ స్వచ్ఛందంగా రాజీనామా నిర్ణయం తీసుకోవడం విశేషం. 2003లో ఏబీ వాజ్‌పేయి సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై విపక్ష నేత హోదాలో నాటి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ అవిశ్వాస తీర్మానం పెట్టారు. కేవలం 189 మంది ఎంపీలు మద్దతివ్వగా, 314 మంది వ్యతిరేకించారు. దాంతో 21 గంటల చర్చ అనంతరం అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. 2018 మోదీ సర్కారుపై టీడీపీ ఎంపీ కేశినేని శ్రీనివాస్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దానికి 135 మంది ఎంపీలు మద్దతివ్వగా 330 మంది వ్యతిరేకించారు. కాగా ఏకైక తెలుగు ప్రధాని పీవీ నరసింహారావు అయిదేళ్ళ పాలనలో మూడుసార్లు అవిశ్వాసాన్ని ఎదుర్కొన్నారు. తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు ప్రభుత్వం మూడుసార్లు అవిశ్వాస తీర్మానాలు ఎదుర్కొని విజేతగా నిలిచింది. తొలిసారి 1992లో బీజేపీ ఎంపీ జశ్వంత్‌సింగ్ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై అధికార, విపక్షాలపై లోక్‌సభ వేదికగా నువ్వా నేనా అన్నట్టుగా వాగ్వాదాం జరిగింది. ఏకంగా 225 మంది ఎంపీలు తీర్మానానికి మద్దతిచ్చారు. 271 మంది వ్యతిరేకించడంతో తీర్మానం వీగిపోయి పీవీ సర్కారు ఊపిరి పీల్చుకుంది. 1992లోనే పీవీ ప్రభుత్వంపై వాజ్‌పేయీ, 1993లో అజయ్ ముఖోపాధ్యాయ్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఇక రాజీవ్ గాంధీ ప్రభుత్వంపై తెలుగు ఎంపీ మాధవరెడ్డి 1987లో విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిలాబాద్ నుంచి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఈయన ప్రవేశపెట్టిన తీర్మానం లోక్‌సభలో మూజువాణి ఓటుతో వీగిపోయింది.

# ఘనంగా ప్రారంభమైన మహిళా శక్తి ప్రచార రథయాత్ర



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళా శక్తి రథయాత్ర ప్రారంభించిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అనంతరం కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి భోది రెడ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో వందలాది మంది మహిళలతో గ్రామమంతా పర్యటించి చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తు గ్యారంటీ, మహిళా శక్తి పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో ఇంటింటికి పర్యటించారు. మహిళా శక్తి తోనే రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పు రాబోతుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకురాళ్లు ఇంటి ఇంటికి తిరుగుతూ మహాశక్తి పథకాల కరపత్రాలను పంచుతూ రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వ ఆవశ్యకతను తెలియజేసినారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం తోనే మహిళా సాధికారత సాధ్యం అయిందని అన్నారు. తెలుగుదేశ ప్రభుత్వం మహిళలకు రక్షణ కవచంలా పనిచేసేదని కానీ ఈనాడు మహిళలు బయటకు వచ్చి స్వతంత్రంగా తిరిగే పరిస్థితి లేదని అన్నారు. అన్నీ విధాల మహిళలకు భారంగా మారిన వైస్సార్సీపీ ప్రభుత్వ అధికార పీఠాన్ని కదలగొట్టగల శక్తి మహిళలకు మాత్రమే ఉందని నెహ్రూ అన్నారు. మన సొంత కుటుంబాన్ని ఆర్థికంగా బలపరచడానికి మహిళ ఎంత శ్రమ పడుతుందో, అదేవిధంగా విచ్ఛిన్నం అయిపోయిన రాష్ట్ర భవిష్యత్తు ను కాపాడి రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి మహిళా శక్తి కృషి చెయ్యాలని జ్యోతుల నవీన్ అన్నారు. ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన పాపానికి మీరు అభివృద్ధి చేయకపోగా, గత అభివృద్ధి ని ఈ ప్రభుత్వం నాశనం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగుమండ లాలపార్టీ అధ్యక్షులు చదరం చంటిబాబు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, మంగ రౌతు రామకృష్ణ, కోర్పు సాయి తేజ, బుర్రి సత్తిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, క్లస్టర్ ఇన్చార్జిలు వీరం రెడ్డి కాశి బాబు, కన్నబాబు, అడపా భరత్, పైడిపాల సూరిబాబు, కుర్ల చిన్నబాబు, అడబాల భాస్కరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, తూము కుమార్, కాళ్ల దొంగబాబు, గోడె బాల, కోట సత్యవతి, నకిరెడ్డి సూర్యవతి, అనంతలక్ష్మి, ధర్మానందకుమారి, అమ్మాజీ, సత్యవేణి, రాపాక లక్ష్మి, చెక్క మరియా, అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వేలంకలో దోమాల గంగాధర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం,హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల



కిర్లంపూడి ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో మండల వైస్సార్సీపీ అధ్యక్షుడు దోమాల గంగాధర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చంటిబాబుకి ఘన స్వాగతం పలికారు.అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ధృవ పత్రాలను అందచేశారు.అనంతరం ఎమ్మెల్యేని దోమాల గంగాధర్ ఏర్పాటు చేసిన గజమాలతో మహిళలు సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు జగనన్న సురక్ష కార్యక్రమం గురించి ప్రజలకు వివరించారు.గంగాధర్ గ్రామాభివృద్ధికి నిరంతరం పాటుపడతాడని,ఆయనకి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా దోమాల గంగాధర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చంటిబాబు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.రానున్న ఎన్నికల్లో మరోకసారి ఎమ్మెల్యే చంటిబాబుని,సీఎం జగన్మోహన్రెడ్డిని ఆశీర్వదించాలని గంగాధర్ కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చదలవాడ బాబీ,మార్కెట్ కమిటీ చైర్మన్ జనపురెడ్డి బాబు,వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి,మండల సచివాలయాల కన్వీనర్ పెనగంటి రాజేష్,ఎంపీటీసీలు గుత్తుర్తి రమణ,గరగ గోవింద్,బండారు ప్రసాద్,సర్పంచులు అడబాల రామాంజనేయులు,అల్లు విజయకుమార్,కాలపురెడ్డి కాశీ విశ్వనాధం, రాయుడు బాబురావు,సచివాలయం కన్వీనర్లు అడబాల శ్రీను,నంది బాలక్రిష్ణ,చిట్టినీడి శివ,పీలా సుబ్రహ్మణ్యం, ఆడారి గంగబాబు,వైస్సార్సీపీ నాయకులు నీలగిరి చిట్టిబాబు,బేతాల భాస్కరరావు, బేతాల వీరబాబు,దోమాల కృష్ణజడ్జి దోమాల రాజా,నీలగిరి కాశీ, శెట్టి సోమరాజు, శెట్టి నాగేశ్వరరావు,ఎమ్మార్వో మాధవరావు,ఈవో పిఆర్డీ రామిశెట్టి వీర్రాజు,విఏఓ కర్రి సాయి,సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ”జీవ వైవిధ్యం - ఆవశ్యకత “ అంశం పై ఏ.పి. జీవ వైవిధ్య సంస్థ చైర్మన్ డా. బి.ఎం.కె.రెడ్డి

**”వార్తా రచన - నిర్ధారణ “ అంశంపై సీనియర్ జర్నలిస్టు శ్రీ ఉడుముల సుధాకర రెడ్డి**

**సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యం లో “డిప్లొమా ఇన్ జర్నలిజం” కోర్సు విద్యార్థులతో పాటు, రాష్ట్రం లోని వర్కింగ్ జర్నలిస్టులకు నిర్వహిస్తోన్న ఆన్ లైన్ అవగాహనా తరగతుల్లో భాగంగా ఈ శనివారం (29-07-23)న , ఏ.పి. జీవ వైవిధ్య సంస్థ చైర్మన్ డా. బి.ఎం.కె.రెడ్డి ప్రత్యేక ప్రసంగం ఇవ్వ నున్నారని ఆ సంస్థ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. “జీవ వైవిధ్యం - ఆవశ్యకత “ అనే అంశం పై శనివారం ఉదయం 9నుంచి 10 గంటల వరకు డా. బి.ఎం.కె.రెడ్డి ప్రసంగిస్తారని ఆ ప్రకటన లో చైర్మన్ పేర్కొన్నారు. “డిప్లొమా ఇన్ జర్నలిజం” కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అదే రోజు “వార్తా రచన - నిర్ధారణ “ అనే అంశం పై సీనియర్ జర్నలిస్టు ఉడుముల సుధాకర రెడ్డి ఉదయం 8నుంచి 9 గంటల వరకు ప్రత్యేక ప్రసంగం ఇస్తారని, డిప్లొమా ఇన్ జర్నలిజం” కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ గా తాము అధ్యక్షత వహిస్తామని, కోర్సు కోఆర్డినేటర్ ఎల్.వి.కె. రెడ్డి పరిచయ కర్తగా, మీడియా అకాడమీ కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు సమన్వయ కర్తగా వ్యవహరిస్తారని చైర్మన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మహాశక్తి పథకంపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న టిడిపి మహిళా నాయకులు



నూజివీడు, జూలై 28, ప్రజాపాలన ప్రతినిధి: మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దే ఉద్దేశంతో మినీ మేనిఫెస్టోలో మహాశక్తి పథకాన్ని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రూపొందించారని నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మహాశక్తి కార్యక్రమాన్ని, ప్రచార వాహనాన్ని ఆయన జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట తప్పను మడమ తిప్పను అంటూ 45 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారన్నారు. ప్రజాసంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్ రెడ్డి లా తమ అధినేత చంద్రబాబు వ్యవహరించరని, ఎటువంటి అప్పులతో సంబంధం లేకుండా సంపద సృష్టించి 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అందిస్తారన్నారు. ఇదేకాక సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు దీపం పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా ఇవ్వడంతో పాటు, తల్లికి వందనం పథకం కింద పాఠశాలకు వెళుతున్న ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15,000 రూపాయలు అందిస్తామన్నారు. అదేవిధంగా జిల్లాలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని సైతం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నెరవేర్చేందుకు చంద్రబాబు నాయుడు పథకాన్ని రూపొందించారన్నారు. ఇవేగాక మహిళలను మహారాణులుగా చేసేందుకు మరెన్నో పథకాలను రూపొందించి పూర్తిస్థాయి మేనిఫెస్టోలో ప్రకటించనున్నారని దీంతో తెలుగుదేశం మహిళలు చంద్రబాబుకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అనంతరం పట్టణంలోని 27 వార్డు గొడుగు వారి గూడెంలో మహాశక్తి పథకాన్ని వివరిస్తూ తెలుగు మహిళలు ప్రతి ఇంటింటికి వెళ్లి ఆడపడుచులకు బొట్టు పెడుతూ పథకం విశిష్టతలను వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు యనమదల ఉషారాణి, ఏలూరు పార్లమెంట్ అంగన్వాడి డ్వాక్రా కమిటీ సభ్యురాలు, కౌన్సిలర్ కొమ్మని విజయ, తెలుగు మహిళా నాయకురాలు గొల్ల దుర్గాదేవి, సయ్యద్ నజీమా, కౌన్సిలర్ తిరుమల శెట్టి సాధన లక్ష్మి స్రవంతి, జయలక్ష్మి, జొన్నలగడ్డ శివలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రెండో వ రోజు మధ్యాహ్న భోజన సమయంలో విద్యుత్ ఉద్యోగుల ధర్నా




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు జగ్గంపేట డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ ఉద్యోగులు డివిజన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పిఆర్సి ని అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ ఎన్ వి ఎస్ నాయుడు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఉద్యమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, జూనియర్ లైన్మెన్ లకు పదోన్నతులు కల్పించాలని, పి ఆర్ సి ని వెంటనే ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. 31వ తేదీన స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు వినతి పత్రాలు అందజేత నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమం ఇక్కడ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, ఈ ఆర్వో ఉద్యోగులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో జరుగుతున్న దాడులపై కేంద్రం చర్యలు తీసుకోవాలని నేడు శాంతి ర్యాలీ - పలువురు పాస్టర్లు, పార్టీల నాయకలు



గుడివాడ : మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను అరికట్టి శాంతిభద్రతలు నెలకొనెల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ 29వ తేది సోమవారం శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని పాస్టర్లు వేశపోగు విజయబాబు, జడ జాన్‌రాజు, ధనరాజు, బలసాని కొండయ్య, కంచర్ల సునీల్, ఎం.కిరణ్‌లు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక గుడ్‌మెన్‌పేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడతూ మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లపై దళిత నాయకలు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధాకార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించే శాంతి ర్యాలీకి అన్ని కులాలు, రాజకీయపార్టీల నాయకులు పాల్గొలన్నారు. శనివారం ఉదయం 9గం॥లకు స్థానిక కొతిబోమ్మ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి శాంతి ర్యాలీ బసుస్టాండు, నెహ్రుచౌక్‌ల మీదుగా ఆర్‌డివో కార్యాలయం వద్ద చేరుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని దళిత సంఘులు, అన్ని క్రైస్తవ సంఘులు, మానవత వాదులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తా చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ డైరెక్టర్‌గా ఏఆర్ శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల ప్రభుత్వం చేపట్టిన బదిలీ ప్రక్రియలో భాగంగా నగర అడిషనల్ కమిషనర్ (క్రైమ్స్), సిట్ చీఫ్‌గా ఉన్న ఏఆర్ శ్రీనివాస్ ఏసీబీకి బదిలీ చేయబడ్డారు. 1994లో డీఎస్పీగా నియమితులైన ఏఆర్ శ్రీనివాస్ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. 2004లో కన్ఫర్డ్ ఐపీఎస్‌గా నియమించపడ్డారు. మూడు దశాబ్దాల పాటు పోలీసు శాఖలోని దాదాపు అన్ని విభాగాల్లో పనిచేశారు. ఇటీవల ఐజీగా పదోన్నతి పొందారు. ప్రతిష్టాత్మక యూఎన్ శాంతి పతకం, సేవా పథకాలు ఆయన విశిష్ట సేవలకు మరింత గుర్తింపునిచ్చాయి.

## హబ్సిగూడ డివిజన్లో రూ 79 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి కార్పొరేటర్ చేతన



మేడిపల్లి, జూలై 28 (ప్రజాపాలన ప్రతినిధి): హబ్సిగూడ డివిజన్లోని రామంతాపూర్ గోకుల్ నగర్, విశాల్ మార్ట్ పక్క వీధిలోరూ 79 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనుల స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డీఈ నాగమణి, ఏఈ సాయికిరణ్, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, కాసం మహిపాల్ రెడ్డి, కాటి పల్లి రవీందర్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బి.వి చారి, నంది కంటి శివ, దాచేపల్లి శ్రీధర్, పుట్ట కృష్ణ, అక్బర్, జెసిబి రాజు, కుమార స్వామి, శివ కుమార్, యాదమ్మ , ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి రాజ్యలక్ష్మి, భాగ్యరేఖ, స్థానిక కాలనీవాసులు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిధిలో అన్ని గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా పని చేయాలి: జడ్పీ చైర్మన్



మధిర రూరల్ జూలై 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న సాధారణ సర్వసభ్య సమావేశానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మున్సిపాలిటీలో పలు ఏరియాలో సందర్శించి వైరా నది ఉన్న వరద పరిసరాలను పర్యటించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ కుస్తున్న బారీ వర్షాలకు, వరదలు మండలం పట్టణ పరిధిలో అన్ని గ్రామాల ప్రజలు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా రానున్నా సీజనల్ వ్యాధులు నుండి ప్రజలను అవగాహన పరిచి అధికారులు సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రభుత్వం నుండి తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు ఏటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చూడాలని డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు క్రమం గా నిర్వహించాలని మరియు వర్షాకాలం ప్రజలు ఎదుర్కునే ప్రతి సమస్యను అధికారులు గుర్తించి ప్రజలకు ఏటువంటి ఇబ్బంది జరగకుండా చూడాలని కేవలం ప్రభుత్వం తోనే కాకుండా ప్రజలు కూడ తగు జాగ్రత్తలు పాటించి పరిశుభ్రత పాటిస్తేనే సీజనల్ వ్యాధుల నుండి తప్పించుకోగలుగుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లలిత సిఐ వసంత కుమార్ ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్ తాసిల్దార్ కృష్ణ ఐపీఎస్ అవినాష్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బంధం శ్రీనివాస్ వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## మంచిర్యాల ఎమ్మెల్యే ను నిలదీసిన రామ్ నగర్ వాసులు



మంచిర్యాల టౌన్, జూలై 28, ప్రజాపాలన: స్థానిక ఎమ్మెల్యే ను నిలదీసిన రామ్ నగర్ వాసులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద ప్రవాహానికి గురైన రాంనగర్ డూప్లెక్స్ బాలాజీ నగర్ వాసులకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేయకుండా ఇక్కడ ఉన్న వాళ్ళందరూ ఆర్థికంగా ఉన్నవాళ్లు కాబట్టి మీరే స్వతహాగా వెళ్లాలని అధికారులు తెలియజేయడంతో వరద సమయంలో డబ్బులు ఉన్నవాళ్లు ఉంటారు లేని వాళ్ళు ఉంటారు అలా అనడం సరియైనది కాదు అని అన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఇస్తానన్న ప్రత్యేక వరద బాధితుల ఫండ్ ఇవ్వకపోవడం గత సంవత్సరం కూలీన మోరీలను ఇప్పటివరకు కూడా మరమ్మత్తులు చేయలేదని ఎమ్మెల్యే ను వార్డు ప్రజలు నిలదీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మొబైల్ షాప్ ప్రారంభించిన ఎస్ఐలు




ఇబ్రహింపట్నం జూలై తేది 28 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీం పట్నంలో పై మొబైల్ షాప్ బ్యాక్ సైడ్ గణేష్ లాడ్జ్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది ప్రారంభోత్సవానికి ఇబ్రహీంపట్నం ఎస్సై మారయ్య ఎస్సై మైబెల్లి ప్రారంభించడం జరిగింది చేయడం జరిగింది బి ఆర్ ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం నాయకుడు ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు ఖానాపూర్ అధ్యక్షుడు మహేందర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుమల రావు రాష్ట్ర నాయకుడు పి రాజ్ కుమార్ దొంతర మోని రాజు కాలే రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అయ్యా మా గోడు వినండి.. మా రోడ్డును బాగు చేయండి





మధిర జూలై 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆత్కూర్ సర్వేనెంబర్ 163 ఇళ్ల స్థలాలు నుండి డబల్ బెడ్ రూమ్ వెళ్లే మార్గంలో రోడ్డు మార్గం లేక ముళ్ళ కంచి తో ఉండి రోడ్డు మార్గం లేక ప్రజలు ఇబ్బంది ఉంటుందని ప్రజలు ఇప్పటికైనా రోడ్డు మార్గం వేసి మమ్మల్ని ఆదుకోవాలని మా గోడు వినాలని అధికారులకు తెలుపుతూ తగు చర్య తీసుకోవాలని రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలి తెలిపారు రెండవ వార్డులో ముస్లిం కాలనీలో రోడ్లు అధ్వానంగా మారాయి. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా కాలనీ రోడ్లు దురదమైయమయ్యాయి. ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మిస్తున్న ఈ ప్రాంతంలోనే రోడ్లు ఇంత అధ్వానంగా ఉంటే ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కనీసం స్పందించడం లేదు. మరమ్మతులకు చర్యలు తీసుకోవడం లేదు. రోడ్డుకి ఇరువైపులా ముళ్ళ పొదలు, పిచ్చిమొక్కలు శుభ్రం చేయడం లేదు. వాన నీరు మురికి గుంటల్లో, కాలువల్లో నిలిచిపోవడం వలన విపరీతంగా దోమలు వస్తున్నాయి. వాటి వలన ప్రజలు మలేరియా డెంగ్యూ వంటి రోగాలు బారిన పడే అవకాశం ఉంది. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సహకారంతో విద్యంగూడ గ్రామంలో ఫర్టిలైజర్ షాప్ ఏర్పాటు



ప్రజాపాలన ప్రతినిధి షాబాద్: షాబాద్ మండల్ మిద్దెంగుడ గ్రామంలో పోయిన సంవత్సరం సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సహకారంతో ఫర్టిలైజర్ షాపు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ అధికారి వెంకటేశం రావడం జరిగింది ఈ షాపు ఏర్పాటు ముఖ్య ఉద్దేశం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి రైతులకు విజ్ఞానవంతులుగా మార్చి వారికి సరైన సూచనలు సలహాలు అందిస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందేందుకు తగిన రైతులకు అవసరమయ్యే నాణ్యమైన ఎరువులు పురుగు మందులు విత్తనాలు తక్కువ ధరలకు అందిస్తూ రైతులకు కావాల్సిన పనిముట్లు కూడా అందుబాటులో ఉంచడానికి సుగుణమాల రైతు ఉత్పత్తిదారుల ఫర్టిలైజర్ షాప్ ఏర్పాటు చేయడం జరిగింది ప్రస్తుతం ఈ సంఘంలో మిద్యంగూడ బొబ్బిలిగామ తిరుమలాపూర్ రేగడి దోస వాడ మామిడిపల్లి గ్రామాలకు చెందిన 90 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు ఈ కార్యక్రమంలో సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ గొల్లపల్లి రత్నాకర్ గ్రామ సర్పంచ్ జయ సుదర్శన్ సంఘం డైరెక్టర్లు లింగం గోపాల్ రెడ్డి యాదవ రెడ్డి అంజయ్య మాజీ సర్పంచ్ భూపతి రాజు మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య ప్రవీణ్ రమేష్ నరసింహ శేఖరయ్యా కృష్ణ ముద్దెం గూడ బొబ్బిలిగామ తిరుమలాపూర్ రేగడి దోసడ గ్రామల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ సైదాపూర్ మండల అధ్యక్షుడుగా రేగుల అశోక్ ముదిరాజ్ నియామకం



సైదాపూర్ ప్రజా పాలన 28 జులై : తెలంగాణ ముదిరాజ్ మహాసభ సైదాపూర్ మండల అధ్యక్షుడుగా రామచంద్రపూర్ గ్రామానికి చెందిన రేగుల అశోక్ ముదిరాజ్ ను నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం .ముదిరాజ్ నియామక పత్రాన్ని రేగుల అశోక్ కి అందజేశారు. ఈ సందర్భముగా ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గుర్రాల మల్లేశం మాట్లాడుతూ రాష్ట్రములో అత్యధిక జనాభా కలిగి వున్నా ముదిరాజులు రాజకీయ చైతన్యాన్ని నింపుకోవాలన్నారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా .అభివృద్ధి చెందాలంటే ముదిరాజులు సంఘ కార్యకలాపాలలో పాలుపంచుకోవాలని, రాజకీయ చైతన్యముతో భాగస్వామ్యులు కావాలన్నారు. నియామకమైన రేగుల అశోక్ నీ అభినందిస్తూ ముదిరాజులని ప్రోత్సహిస్తూ, కుల సంఘ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. ఈ నియామకానికి సహకరించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు కొలకాని నరసయ్య ముదిరాజ్ , ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువత అధ్యక్షులు పండుగ బాలు ముదిరాజ్, మరియు జడ్పీటీసీ సభ్యులు పిట్టల కరుణ రవీందర్, మాజీ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ పోలు లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా మహాసభ ఉపాధ్యక్షులు రాయిశెట్టి చంద్రయ్య, బండారి నరేందర్ ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పండుగ నాగరాజు ముదిరాజ్, అధ్యయన వేదిక జిల్లా అధ్యక్షులు బండారి భూమేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీకగా మొహరం పండుగ



సైదాపూర్ ప్రజా పాలన జూలై 28 : త్యాగానికి ప్రతిగా హిందువులు ముస్లింలు కలిసి మెలిసి జరుపుకునే మొహరం పీర్ల పండుగ. కరీంనగర్ జిల్లా సైదాపూర్ కేంద్రంలోనీ సర్వాయిపేట, శివరంపల్లి ,వెంకటేశ్వర పల్లి, తోపాటు సైదాపూర్ ఎక్లాసన్పూర్ రామచంద్రపూర్ జాగిరిపల్లి ఎల్లబోతారం గ్రామాలలో రెండు రోజులపాటు మొహరం పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మొహరం వేడుకలను చూసేందుకు మన రాష్ట్ర నలుమూలల నుండి కాక ఇతర రాష్ట్రాలు హైదరాబాద్ వరంగల్ నిజామాబాద్ కర్ణాటక, మహారాష్ట్ర పాటు దక్షిణ భారతదేశంలో వలస వెళ్లిన అనేకమంది భక్తులు విధిగా హాజరై హసేన్ హుస్సేన్ పేర్లను దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. వివిధ గ్రామాల నుండి భక్తులు కార్లు ఆటోలు బండ్లపై , ట్రాక్టర్లు వివిధ మోటార్ వాహనాలపై తరలివచ్చి హసన్ హుస్సేన్ పేర్లను గండ దీపాల తో గుడి చుట్టూ ప్రదర్శనలు చేసి నైవేద్యం సమర్పించి గొర్రెలను సమీర్పించి తమ మొక్కలు తెచ్చుకున్నారు. రెండు రోజులపాటు జరిగే మొహరం పండుగ జన సమూహం తో కిక్కిరిసిపోయింది. మొహరం సందర్భంగా స్వీట్స్ దుకాణాలు, పిల్లలకు ఆట వస్తువులు దుకాణాలు వెలిశాయి. మొహరం పండుగ సందర్భంగా నా మొహరం పండుగ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుల పెద్దల ఆధ్వర్యంలో క్రమశిక్షణతో భక్తిశ్రద్ధలతో పండుగ వాతావరణం లో మొహరం జరుపుకున్నారు వెంకటేశ్వర పల్లి గ్రామ సర్పంచ్ బొడిగ పద్మజా కొమురయ్య మొహరం పండుగకు వచ్చే భక్తులకు మౌలిక వసతులు అన్ని ఏర్పాట్లు చేశారని ఆయన విలేకరులకు తెలిపారు.

## భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలను సందర్శించిన ఆర్డిఎంఏ కమిషనర్ కార్పొరేటర్



మేడిపల్లి, జూలై 28 (ప్రజాపాలన ప్రతినిధి):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. 15వ డివిజన్ విహారిక కాలనీ పరిధిలో భారీ వర్షంతో వచ్చిన వరదతో లోతట్టు ప్రాంతాన్ని ఆర్డిఎంఏ, కమిషనర్ వంశీకృష్ణ, స్థానిక కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ సందర్శించారు. ఈ వరద నీటితో కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు కార్పొరేటర్ వివరించారు. ఇక్కడ నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్,ఏఈ,ఆర్ఓ, కాలనీ అధ్యక్షులు సుధాకర్, డివిజన్ నాయకులు వెంకటేష్ గౌడ్, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డీఎస్ఎల్ మాల్లో బార్బెక్యూ నేషన్ అవుట్లెట్ ప్రారంభం




మేడిపల్లి, జూలై 28 (ప్రజాపాలన ప్రతినిధి): భారతదేశంలోని ప్రముఖ క్యాజువల్ డైనింగ్ చైన్లలో ఒకటైన బార్బెక్యూ నేషన్ 'లైవ్ ఆన్-ది- టేబుల్' గ్రిల్ కాన్సెప్ట్ కు మార్గదర్శి అయిన బార్బెక్యూ శుక్రవారం ఉప్పల్లోని డీఎస్ఎల్ మాల్లో కొత్త అవుట్ లెట్ ను ప్రారంభించారు. 4956 చదరపు అడుగుల విస్తీర్ణంలో శక్తివంతమైన, అధునాతన ఇంటీరియర్స్తో ప్రారంభించారు. ఈ సందర్భంగా బార్బెక్యూ నేషన్ హాస్పిటాలిటీ లిమిటెడ్ చీఫ్ డెవలప్ మెంట్ ఆఫీసర్ మన్సూర్ మెమన్ మాట్లాడుతూ బార్బెక్యూ నేషన్లోని ఈట్-ఆల్-యు-కెన్ బఫే శాకాహారం, మాంసాహార స్ప్రెడ్‌లలో అనేక రకాల వంటకాలను అందిస్తుందన్నారు. స్టార్టర్స్ కోసం, మాంసాహారులు తేవా మటన్, గుర్దా మసాలా, పెరి-పెరి గ్రిల్డ్ చికెన్, హాట్ గార్లిక్ గ్రిల్డ్ రొయ్యలు, తందూరి టాంగ్డి, మటన్ సీక్ కబాబ్, కోస్టల్ బార్బెక్యూ వీప్ వంటి మటన్ రుచికరమైన వంటకాలు అందిస్తున్నామని తెలిపారు. బాబ్, కార్న్ ఆన్ కబాబ్, హనీ సెసేమ్ సిన్నమోన్ పైనాపిల్, ఇతర వాటిలో మాంసాహారుల కోసం ప్రధాన కోర్సు విభాగంలో చికెన్ దమ్ బిర్యానీ, మటన్ రోగన్ జోష్, బటర్ చికెన్ మసాలా ఉన్నాయన్నారు. శాకాహారులు పనీర్ బటర్ మసాలా, మేథీ మటర్ మలై, దాల్-ఈ-డమ్, వెజ్ దమ్ బిర్యానీలను తినవచ్చని తెలిపారు. లైవ్ కౌంటర్లు మటన్ చాప్, భునా తవా మటన్, చాక్లెట్ పూరీ, కీమా పాప్, చికెన్ సీక్ వంటి వివిధ రకాల నాన్- ఏజ్/వెజ్ కలవన్నారు. డెజర్ట్ విభాగంలో డాక్లెట్ బ్రౌనీ, రెడ్ వెల్వెట్ పిట్టలు, అంగూరి గులాబ్ జామూన్, కేసరి ఫిర్ని మరిన్ని ఉన్నాయన్నారు. కుల్ఫీలు ఎంతో రుచికరంగా ఉన్నాయని తెలిపారు.

## కోట ధర్మ కుటుంబాన్ని పరామర్శించిన.. డాక్టర్ రాంబాబు



ఎర్రుపాలెం జులై 28( ప్రజాపాలన ప్రతినిధి): మండల పరిధిలోని భీమవరం గ్రామానికిచెందిన మదిర రూరల్ పోలీస్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న కోట ధర్మ,మాతృమూర్తి కోట జమలమ్మ ఇటీవల మరణించగా వారి దశదినకర్మకు ప్రముఖ వైద్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ఓదార్పును మృతురాలి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కోట కృష్ణయ్య, శీలం రాజశేఖర్ రెడ్డి, పేరం మల్లేశ్వరరావు,మురళి,మేకల రమేష్,షేక్ సలీం పాల్గొన్నారు.

## మృతి చెందిన చల్మారెడ్డికి నివాళు లర్పించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ఇబ్రహింపట్నం జూలై తేది 28 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ఉద్యమకారుడు జిల్లా జేఏసీ మాజీ అధ్యక్షులు వెదిరె చెల్మారెడ్డి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చిన రాష్ట్ర విద్యాశాఖామాత్యులు సబితా ఇంద్రారెడ్డి జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆసక్తి గల యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలి: కలెక్టర్ హరీష్

ఇబ్రహింపట్నం జూలై తేది 28 ప్రజాపాలన ప్రతినిధి :వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం, శంషాబాద్ , రంగారెడ్డి జిల్లా నిరుద్యోగులైన యువతీ యువకులు స్వయం ఉపాధి కోర్సులలో వృత్తి నైపుణ్య శిక్షణ పొందుటకై దరఖాస్తులకు ఆహ్వానం.యువజన క్రీడల శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యములో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మునిసిపాలిటీలోని ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణములోని భవనంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో నిరుద్యోగులైన యువతీ యువకులకు వివిధ స్వయం ఉపాధి కోర్సులలో తక్కువ ఫీజుతో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.కావున నిరుద్యోగులైన ఆసక్తి గల యువతీ యువకులు ఈ క్రింద తెలిపిన కోర్సులలో శిక్షణ పొందుటకు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడమైనది.

క్ర.సం. కోర్స్ పేరు శిక్షణ కాల పరిమితి ఫీజు అర్హత
1 బ్యూటిషన్ మూడు నెలలు 1500/- 7th Pass
2 ఫ్యాషన్ డిజైనింగ్ /టైలారింగ్ మూడు నెలలు 1500/- 7th Pass
3 యం.ఎస్.ఆఫీస్ మూడు నెలలు 1000/- 10th Pass/ఫెయిల్ 4 సి.సి. టి.వి. టెక్నీషియన్ మూడు నెలలు 1500/- 10th Pass/ఫెయిల్

తేదీ:01.08.2023 నుండి పైన తెలిపిన కోర్సులలో శిక్షణ ప్రారంభం అవుతుంది. కావున ఆసక్తి గల యువతీ యువకులు ఇతర వివరములకొరకు సెంటర్ ఇంచార్జిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవలసిందిగా అని డా. హరీష్, ఐ.ఏ.ఎస్., కలెక్టర్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్,రంగారెడ్డి జిల్లా కోరారు. కోర్స్ పూర్తి అయినవారికి ఎగ్జామ్స్ నిర్వహించి మరియు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుంది.

## తల్లాడలో పీరీలను ఊరేగించిన ముస్లిం సోదరులు..



తల్లాడ, జులై 28 (ప్రజాపాలన న్యూస్): మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని నవరాత్రులలో భాగంగా శుక్రవారం తల్లాడలో ముస్లిం సోదరులు పీరీలను ఊరేగించారు. తల్లాడ పట్టణంలోని వెలుగు ఆఫీస్ సమీపంలో పీర్లసావిడి వద్ద గత తొమ్మిది రోజులుగా ముస్లిం సోదరులు హోమగుండాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పీర్లను చేత పట్టుకుని డప్పు, వాయిద్యాలు, మేళ్లతాళ్లల నడుమ తల్లాడ పట్టణంలోని పురవీధుల్లో ఊరేగించారు. పీర్ల ముజావర్ షేక్. ఈ సుబ్ ఆధ్వర్యంలో ముస్లిం యువకులు, మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీర్ల సావిడి వద్ద సంతానం కోసం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సంతానం లేని వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిమ్స్ మత పెద్దలు షేక్ ఈసుబ్. షేక్ చాంద్ పాషా. నన్నేసా. రఫీ. మదర్. యాకుబ్ పాషా. మేహారాజ్. నజీర్. ఫై జూన్. బాజీ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఈ రోడ్ సంగతి జరా పట్టించుకోరూ: టిడిపి





మధిర రూరల్ జూలై 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో అనేక రోడ్లు ముళ్ళ కంచి పెరిగి డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకుండా ఎక్కడ చెత్త అక్కడే ఉంటూ దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు ఇప్పటికైనా అనేక వార్డులలో అస్తవ్యస్తంగా ఉంటూ డ్రైనేజీ చెత్త చెదారం ముళ్ళ కంచితో పెరిగి మొన్న కురిసిన భారీ వర్షాల సందర్భంగా, మధిర మున్సిపాలిటీ పరిధిలోని వైరాయేరు పరిసర ప్రాంతాలయిన మసీదు రోడ్, యాదవ బజార్, లడక్ బజార్, అయ్యప్పగుడి రోడ్, సాయిబాబా గుడి రోడ్డులనుతెలుగుదేశం పార్టీ నాయకుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ 17 వ వార్డు లోని సాయిబాబా గుడి వెనుక వైపు వున్నరోడ్ గుంతల దుర్వాసనతో డ్రైనేజీ వ్యవస్థలో సరిగా లేక ముళ్ళ చెత్త చెదారం డ్రైనేజీ వ్యవస్థ మయంగావుండి నడవటానికి ఏ మాత్రం అనుకూలంగా లేకుండా తయారైందని గమనించింది. వర్షం పడితే చాలు మా అగచాట్లు దేవుడికెరుకని అక్కడ నివాసముంటున్నవారు వారు తెలిపారు తెలుగుదేశం నాయకులకు తమ పరిస్థితి మొరపెట్టుకున్నారు. ఎవరి ఇంటి ముందు వారే స్వంత ఖర్చులతో రోడ్ కు మట్టి తోలుకుని గుంతలు పూడ్చుకుని నడుస్తున్నామని, మొన్న కురిసిన భారీ వర్షాలకు రోడ్డంతా బురదలు తేలి, బయటకు వెళ్ళటానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. మున్సిపాలిటీ అధికారులు పన్నులు మాత్రం టంచనుగా వసూలు చేస్తున్నారని, మా ఇబ్బందులు పట్టించుకోవడం లేదని వాపోయారు. స్థానిక వార్డు కౌన్సిలర్ కు కుడా రోడ్ విషయమై చాలాసార్లు విజ్ఞప్తి చేశామని, అదిగో ఇదిగో అన్నారే కానీ ఇంతవరకు అతీ గతీ లేదని చెప్పారు. మీరైనా తమ సమస్య పరిష్కారంలో చొరవ తీసుకోవాలని తెలుగుదేశం నాయకులను వారు కోరారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు, మల్లాది హనుమంతరావు, ఐటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్ కుమార్, 14 వ వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు (బాబు) మాట్లాడుతూ దాదాపు ఆరు సంవత్సరాలనుండి సరైన రోడ్ లేకుండా ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మునిసిపల్ చైర్మెన్, అధికారులు ఏం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కనీసం మున్సిపాలిటీ కి అదనంగా వచ్చిన 30 కోట్ల నిధులనుండైనా ఈ రోడ్ నిర్మాణానికి కేటాయించకుండా బాధ్యతారాహిత్యముగా వ్యవహరిస్తున్నారని, ముప్పై కోట్లు అప్పుడే ఆవిరియైపోయాయా అని నిలదీశారు. ఇప్పటికైనా తక్షణమే ఎస్టిమేట్ వేసి ఈ మార్గం లో సిమెంట్ రోడ్ వేయాలని వారు డిమాండ్ చేసారు. మధిర టౌన్ టీడీపీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, టీడీపీ నాయకుడు మేడా వెంకటేశ్వరరావు, తదితరులు టీడీపీ బృందం లో వున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుడు వేదిరే చల్మరెడ్డి మరణం ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి తీరని లోటు

### వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్



ఇబ్రహింపట్నం జూలై తేది 28 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం అరుట్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు వేదిరే చల్మరెడ్డి శుక్రవారం తెల్లవారు జామున తుర్కయాంజల్. మున్సిపాలిటీ రగన్నగూడ తన నివాసంలో. అనారోగ్యంతో మరణించాడుటి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ వేదిరే చల్మరెడ్డి పార్థిక దేహం పై పులా మాల వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించాడు ఈ సందర్భంగా మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ వేదిరే చల్మ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో నాకు రాజకీయ గురువు రాజకీయం అంటే ఎలా చేయాలో నేర్పిన గొప్ప నాయకుడు చల్మరెడ్డి అన్నారు తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముందుడి ఉద్యమం చేసి ఎంతో మంది యువకులను చైతన్య వంతులను చేసిన గొప్ప ఉద్యమ కారుడు అరుట్ల గడ్డపై అమరవీరుల స్తూపం నిర్మించిన దమ్మున్న నాయకుడు చల్మరెడ్డి అరుట్ల గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల శిథిలావస్థకు చేరితే దానిపై.గ్రామస్తులతో కలసి ఉద్యమం చేసి ప్రభుత్వం పై ఒత్తిడి చేసి నూతన పాఠశాల భవనానికి నిధులు మంజూరు చేయించిన ఉద్యమ నాయకుడు చల్మ రెడ్డి అలాంటి ఉద్యమకారుడు చేసిన ఉద్యమలుసేవలు మరువ లేనివి అన్నారు ఈకార్యక్రమంలోమండలం అధ్యక్షుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్బిసి సెల్ మండలం అధ్యక్షుడు బుర జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నగర్లో మౌలిక వసతులు కల్పించాలని కేటీఆర్ కు వినతి



వేడిపల్లి, జూలై 28 (ప్రజాపాలన ప్రతినిధి):రామంతాపూర్ డివిజన్లోని కేసీఆర్ నగర్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సమక్షంలో మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ కు వినతి పత్రం సమర్పించారు. కేసీఆర్ నగర్లో 5 వేల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, కాలనీలకు సంబంధించి మౌలిక సదుపాయాల వసతుల గురించి మంత్రి కె.తారకరామారావును మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను కేటిఆర్ కు వివరించారు. ముఖ్యమైన సమస్యలు డ్రైనేజీ లైన్,.ట్రంక్ లైన్ ,మంచి నీరు, ఇంటి నెంబర్లు, రోడ్లు,విద్యుత్ స్తంభాలు,విధి దీపాలు,ఐ మాల్స్ లైట్స్ తదితర వసతులు కల్పించాలని కేటీఆర్ కు విన్నవించారు. సానుకూలంగా స్పందించి మంత్రి కేటీఆర్ సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. మాజీ మేయర్ బొంతు రాంమోహన్ కేసీఆర్ నగర్ కాలనీలో పర్యటించి నపుడు అక్కడ నెలకొన్న సమస్యలను కేటీఆర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,అలె రమేష్ ,మనీష్ ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలతో ఇండ్లు కూలిన బాధితులకు అండగా మేముంటాం: ఎమ్మెల్యే అంజన్న

### కొందుర్గ్ మండలంలో ఇండ్లు కూలిపోయిన 66 మంది బాధితులకు ఆర్థిక సహాయం అందజేత గృహాలక్ష్మీ పథకం వర్తింపు





ప్రజాపాలన ప్రతినిధి కొందుర్గు: గత వారం రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన బాధితులకు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అండగా నిలిస్తున్నారు. మీరు అధైర్య పడదు మేమున్నామని భరోసా కల్పిస్తున్నారు. సొంతంగా తమకు తోచినవిధంగా ఆర్థిక సహాయం చేస్తూ వారి కుటుంబాలో ధైర్యం నింపుతున్నారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యే తనయుడు, బీఆర్ఎస్ యువనాయకుడు వై. మురళీ కృష్ణ యాదవ్ శుక్రవారం కొందుర్గు మండలలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించి ఇండ్లు కూలిపోయిన బాధితులను పరామర్శించారు. స్థానిక నాయకులతో కలిసి ఆర్థిక సహాయం అందించారు. వర్షాలతో జరిగిన నష్టం వివరాలను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే సహాయం అందిస్తామని తెలిపారు. ఇండ్లను కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం నుంచి గృహాలక్ష్మి పథకాన్ని ఖచ్చితంగా వర్తింపాచేస్తామని స్పష్టం చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. సుమారు 66 మంది బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలోనూ సబ్ డివిజన్ విద్యుత్ సిబ్బంది సేవలు అభినందనీయం



మధిర రూరల్ జూలై 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోఅధికారుల పర్యవేక్షణ సిబ్బంది కృషితో వర్షంలోనూ నిరంతరం విద్యుత్ సరఫరామధిర సబ్ డివిజన్ విద్యుత్ సిబ్బందిపై ప్రజలు ప్రశంసలుగత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల మధ్య కూడా విద్యుత్ శాఖ మధిర సబ్ డివిజన్ పరిధిలో నిరంతర విద్యుత్ సరఫరా అందించారు. గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం, విద్యుత్ స్తంభాల మీద చెట్లు పడి లైన్లు తెగిపోవడం, ట్రాన్స్ఫారాల మధ్య అవాంతరాల ఏర్పడటం, జరిగింది. అయినా కూడా వినియోగదారుల ఇళ్లకు విద్యుత్ సరఫరా లో ఏర్పడిన లోపాలు సవరించడం వీటిని ఎప్పటికప్పుడు విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణ మధ్య ఆ శాఖ సిబ్బంది 24 గంటల నిరంత శ్రమతో విద్యుత్ సరఫరా లో ఎదురైనా ప్రతి ఒక్క అవాంతరాన్ని తక్షణం సరిచేసి వినియోగదారులకు ఎక్కడ విద్యుత్ సరఫరాలో లోపం తలెత్తకుండా విద్యుత్ సరఫరా చేసినారు. మధిర విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఏ డి ఈ ఎం. అనురాధ గారి నిరంతర పర్యవేక్షణలో మధిర టౌన్ రూరల్ ఏఈలు ఎస్ అనిల్ కుమార్, కే నాగేశ్వరరావు మరియు ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్ ఏఈలు జి అనూష, ఆర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో అవాంతరాలు లేని నిరంతర విద్యుత్ సరఫరా అందించడం జరిగినది.

## చల్మారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహింపట్నం జూలై తేది 28 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ఉద్యమకారుడు రంగారెడ్డి జిల్లా జేఏసీ చైర్మన్ వేదిరే చల్మా రెడ్డి ఈరోజు ఉదయం 05:00 గంటలకు అనారోగ్యంతో మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మెగా టౌన్షిప్ లో వారి నివాసానికి విచ్చేసి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు, భగవంతుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ చల్మా రెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు, భావితరాల భవిష్యత్తు కోసం నిత్యం ఆలోచించేవారని తెలిపారు, ఒక మంచి నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకర విషయం అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఎదుళ్ళ జంగారెడ్డి, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, ఈర్లపల్లి వెంకటరెడ్డి,దెంధి రాంరెడ్డి,మరియు స్థానిక నాయకులు, బంధుమిత్రులు తదితరులున్నారు..

## లక్ష్మారెడ్డిని పరామర్శించిన కొండూరు సుధాకర్..



తల్లాడ, జులై 28 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడుగునూరి లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురైయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి బలపరిచిన సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ శుక్రవారం ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, నారపోగు వెంకటేశ్వర్లు, పోట్రు శ్రీనివాసరావు, భానోత్ నరసింహారావు, గొడుగునురు శ్రీనివాస రెడ్డి, మాగంటి శ్రీను ఉన్నారు.

## నూతన విద్యుత్ కార్యాలయం నిర్మాణం కోసం స్థల పరిశీలించిన అధికారులు



మధిర జూలై 28 ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదేశాలతో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ శాఖ కార్యాలయాని కావలసిన స్థలాన్ని ఈరోజు తహసిల్దార్ కృష్ణ విద్యుత్ శాఖ వైరా డిఈ కృష్ణ పరిశీలించారు. మధిర లో విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కి నూతన కార్యాలయం లేక ఎన్ఎస్పి రేకుల షెడ్డుల్లో తీవ్ర ఇబ్బందుల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ దృష్టికి తీసుకురావడంతో ఆయన ఆదేశాల మేరకు మధిర విద్యుత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన ఎన్ఎస్పి అధికారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని తాసిల్దార్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏవో రవి వర్మ విద్యుత్ శాఖ రూరల్ ఏఈ నాగేశ్వరావు చెరుపల్లి శ్రీధర్ పాల్గొన్నారు.


## భరత్ పూర్వ విద్యార్థికి ఐఐటీ లో సీట్ : భరత్ విద్యానికేతన్



మధిర జూలై 28 ప్రజాపాలన ప్రతినిధి. మున్సిపాలిటీ పరిధిలో స్థానిక భరత్ విద్యానికేతన్ లో 10 వ తరగతి వరకు ఐఐటి ఫౌండేషన్ తో విద్యను అభ్యసించిన ఐలూరి మహీధర్ రెడ్డి, ఖాజీపురం ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న కుర్ణవెల్లి గ్రామానికి చెందిన ఐలూరి భిక్షా రెడ్డి లక్ష్మిల కుమారుడు కర్ణాటక రాష్ట్రం లోని ఐ ఐ టి దార్వాడ్ క్యాంపస్ నందు ఓపెన్ కేటగిరి లో సీట్ సంపాదించినాడు. ఈ సందర్భంగా భరత్ విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీమతి విద్యాలతా వెంకటరెడ్డి లు మాట్లాడుతూ మా విద్యాసంస్థల్లో ఐఐటి లో ర్యాంకు పొందటం విద్యార్థులకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు వారు ముందు భవిష్యత్తులో అనేక రకాలుగా విద్యలో ఉన్నంతస్థాయి ఎదగాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కటికల సత్యనారాయణ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ, మహేందర్ రెడ్డి తల్లిదండ్రులు, భరత్ విద్యానికేతన్ హెచ్ఎం జింకల కోటేశ్వరరావు, ఐఐటి డిఎన్ కటికల రవీందర్ రెడ్డి, ఫిజిక్స్ ఫ్యాకల్టీ త్రివేణి, తదితరులు అభినందించారు



# "బ్రో" - మేసేజ్ తో సాగే ఫ్యామిలీ డ్రామా!




పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలయికలో సముద్రఖని దర్శకత్వంలో వచ్చిన ఈ బ్రో సినిమా రాక కోసం పవర్ స్టార్ అభిమానులతో పాటు తెలుగు ప్రేక్షకులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారు. ఆ ఆసక్తిని రెట్టింపు చేస్తూ ఈ చిత్రం ఈ రోజు అత్యధిక థియేటర్లలో విడుదల అయింది. మరి ఈ చిత్రం, ఆడియన్స్ ను ఏ మేరకు మెప్పించిందో సమీక్షలోకి వెళ్లి తెలుసుకుందాం.

కథ :

మార్కండేయ(సాయి ధరమ్ తేజ్) వర్క్ కి తప్ప మిగిలిన వ్యక్తులకు టైం లేదంటూ ఎప్పుడూ బిజీగా ఉంటాడు. లైఫ్ లో ఎదగడానికి చాలా కష్ట పడతాడు. తన కంపెనీలో మంచి పొజిషన్ కి వెళ్తాడనుకునే సమయంలో మార్కండేయ ఒక యాక్సిడెంట్ లో చనిపోతాడు. అప్పుడే టైమ్ గాడ్ (పవన్ కళ్యాణ్) మార్కండేయ లైఫ్ లోకి ఎంట్రీ ఇస్తాడు. ఆ తర్వాత జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో మార్కండేయ తిరిగి బతికాడా ?, లేదా ?, బతికితే టైమ్ గాడ్ (పవన్ కళ్యాణ్) అతనికి ఎన్ని డేస్ టైమ్ ఇచ్చాడు?, ఈ మధ్యలో మార్కండేయ లైఫ్ లో జరిగిన సంఘటనలు ఏమిటి?, చివరకు మార్కండేయ అర్థం చేసుకున్న అంశం ఏమిటి?, అలాగే అతని జీవితం చివరికి ఎలా ముగిసింది? అనేది మిగిలిన కథ.

ప్లస్ పాయింట్స్ :

పవర్ స్టార్ ఫ్యాన్స్ కు ఏం కావాలో అవన్నీ ఒక సినిమాలో పెట్టి తీసిన సినిమా ఇది. పవన్ ఫ్యాన్స్ కి ఈ సినిమా ఫుల్ కిక్ ఇస్తోంది. పవన్ కళ్యాణ్ తన స్క్రీన్ ప్రెజెన్స్ తో పాటు తన మార్క్ టైమింగ్ తో కూడా ఈ సినిమాకి హైలెట్ గా నిలిచారు. తన పాత్రలో డిఫరెంట్ వేరియేషన్స్ చూపిస్తూ ఎప్పటిలాగే పవన్ తన మ్యాజరిమ్ తాలూకు పెర్ఫార్మెన్స్ తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు. ప్రధానంగా సినిమాలో పవన్ ఎంట్రీ సీన్స్, ఇంటర్వెల్ సీక్వెన్స్, అలాగే క్లైమాక్స్ మరియు ముఖ్యంగా పవన్ డైలాగ్స్ చాలా బాగున్నాయి. ఈ సినిమాలో మరో హీరోగా నటించిన సాయి ధరమ్ తేజ్ కూడా నటన పరంగా ఆకట్టుకున్నాడు. కొన్ని ఏమోషనల్ సీన్స్ లోనూ తేజ్ చాలా బాగా నటించాడు. హీరోయిన్ కేతిక శర్మ కూడా తన గ్లామరన్ పెర్ఫార్మెన్స్‌తో బాగానే నటించింది. అలాగే తల్లి పాత్రలో సీనియర్ నటి రోహిణి నటించిన విధానం ముఖ్యంగా ఎమోషనల్ సీన్స్ లో ఆమె నటన చాలా బాగుంది. మరో పాత్రలో నటించిన ప్రియా ప్రకాష్ వారియర్ కూడా తన పాత్రకు తగ్గట్లు చాలా బాగా చేసింది. కామెడీ కింగ్ బ్రహ్మానందం తన కామిక్ హావభావాలతో నవ్విస్తూనే.. పవన్ గురించి చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్స్ బాగున్నాయి. సుబ్బరాజు, ఊర్వశి రౌతేలా తమ పాత్రల పరిధి మేరకు బాగానే నటించారు. అదేవిధంగా మిగిలిన నటీనటులు కూడా అయా పాత్రల్లో తమ నటనతో ఆకట్టుకున్నారు. ఇక కామెడీని హ్యాండిల్ చేయడంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న త్రివిక్రమ్ తనదైన ప్లేతో, తన మార్క్ డైలాగ్ లతో కొన్ని చోట్ల ఆకట్టుకున్నారు.

మైనస్ పాయింట్స్ :

రచయితగా త్రివిక్రమ్ – దర్శకుడిగా సముద్రఖని గుడ్ పాయింట్ తో పాటు డీసెంట్ ఎమోషన్స్ మరియు కొన్ని ఫన్ మూవెంట్స్ తో ఆకట్టుకున్నప్పటికీ.. అలాగే కొన్ని ఎమోషనల్ సన్నివేశాల్లో మంచి పనితీరుని కనబర్చినప్పటికీ.. కథనం విషయంలో మాత్రం పెద్దగా ఆకట్టుకోలేకపోయారు. త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే అండ్ డైలాగ్స్ రాస్తున్నాడు కాబట్టి, ఫుల్ కామెడీ ఉంటుందనుకుని వెళ్లిన ప్రేక్షకులు నిరాశ పడతారు. త్రివిక్రమ్ తన రచన విషయంలో కూడా ఆశించిన స్థాయిలో రాణించలేదు. దీనికితోడు పవన్ ఫ్యాన్స్ ను మాత్రమే దృష్టిలో పెట్టుకునే డిజైన్ చేసిన సీన్స్ అండ్ సాంగ్స్ కూడా సాధారణ ప్రేక్షకులకు పెద్దగా కనెక్ట్ కావు. అలాగే పవన్ చెప్పే డైలాగ్స్ కూడా మాస్ ఆడియన్స్ కి పెద్దగా ఎక్కవు. కానీ, పవన్ ఫ్యాన్స్ కి మాత్రం ఫుల్ కిక్ ఇస్తాయి. మొత్తమ్మీద స్క్రీన్ ప్లే ఇంట్రెస్ట్ గా సాగకపోవడం, కొన్ని సన్నివేశాలు సినిమాటిక్ గా సాగడం, దీనికి తోడు సెకెండ్ హాఫ్ లో కొన్ని సీక్వెన్సెస్ కూడా సరిగ్గా వర్కౌట్ అవ్వకపోవడం వంటి అంశాలు సినిమా రేంజ్ ని తగ్గిస్తాయి.

సాంకేతిక విభాగం :

సాంకేతిక విభాగం విషయానికి వస్తే.. సముద్రఖని దర్శకుడిగా ఆకట్టుకున్నా.. పూర్తిస్థాయిలో మెప్పించలేకపోయారు. త్రివిక్రమ్ కూడా తన కథనాన్ని ఇంకా ఆసక్తికరంగా మలిచి ఉంటే బాగుండేది. సంగీత దర్శకుడు థమన్ ఎస్ సమకూర్చిన పాటలు ఆడియో పరంగా కంటే కూడా.. సినిమాలో విజువల్ గా పరంగా బాగున్నాయి. వాటి పిక్చరైజేషన్ కూడా బాగుంది. థమన్ నేపథ్య సంగీతం కూడా బాగుంది. అలాగే సినిమాటోగ్రఫీ వర్క్ కూడా బాగుంది. సినిమాలోని సన్నివేశాలన్నీ కథకి అనుగుణంగా చాలా అందంగా చిత్రీకరించారు. ఇక నవీన్ నూలి ఎడిటింగ్ బాగున్నప్పటికీ.. సెకండ్ హాఫ్ కథనాన్ని ఇంకా సాధ్యమైనంత వరకు ట్రీమ్ చేసి ఉంటే.. సినిమాకి ప్లస్ అయ్యేది. నిర్మాతలు టి.జి.విశ్వ ప్రసాద్, వివేక్ కూచిబొట్ల ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. వారి నిర్మాణ విలువలు చాలా బాగున్నాయి.

తీర్పు :

పైన చెప్పుకున్నట్లుగానే పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కి ఈ బ్రో సినిమా ఫుల్ కిక్ ఇస్తోంది. సినిమాలో గుడ్ మేసేజ్ తో పాటు డీసెంట్ ఎమోషన్స్ అండ్ కొన్ని చోట్ల ఫన్ ఎలివెంట్స్ ఆకట్టుకున్నాయి. అయితే, కొన్ని చోట్ల స్క్రీన్ ప్లే ఇంట్రెస్ట్ గా సాగకపోవడం, సెకెండ్ హాఫ్ లో కొన్ని సీక్వెన్స్ కూడా సరిగ్గా వర్కౌట్ అవ్వకపోవడం వంటి అంశాలు సినిమాకి మైనస్ అయ్యాయి. కానీ, పవర్ స్టార్ తన నటనతో, తన డైలాగ్ మాడ్యులేషన్ తో, మ్యానరిజమ్స్ తో ఈ సినిమాని మరో లెవల్ కి తీసుకు వెళ్లారు. ఓవరాల్ గా ఈ బ్రో చిత్రం పవన్ ఫాన్స్ ను మాత్రం చాలా బాగా ఆకట్టుకుంటుంది. అయితే, మిగిలిన వర్గాల ప్రేక్షకులని ఎంత వరకు అలరిస్తుందో చూడాలి.

## "డబుల్ ఇస్మార్ట్" కోసం బాలీవుడ్ స్టార్.?





ప్రస్తుతం మన టాలీవుడ్ లో ఉన్న పలు క్రేజీ కాంబినేషన్ చిత్రాల్లో మాస్ దర్శకుడు పూరి జగన్నాథ్ అలాగే యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని కాంబినేషన్ కూడా ఒకటి. మరి ఈ కాంబినేషన్ లో వచ్చిన మొట్ట మొదటి సినిమానే సెన్సేషనల్ హిట్ అయ్యి మాస్ లో భారీ హిట్ అయ్యింది. ఇక ఆ చిత్రమే ఇస్మార్ట్ శంకర్ కాగా దీనికి మించి అయితే నెక్స్ట్ మేకర్స్ అనౌన్స్ చేసిన సీక్వెల్ చిత్రమే "డబుల్ ఇస్మార్ట్". మరి రెట్టింపు ఎనర్జీతో పాన్ ఇండియా లెవెల్లో అనౌన్స్ చేసిన సినిమా షూటింగ్ ఇపుడు స్టార్ట్ కాగా ఈ సినిమాపై లేటెస్ట్ గా మరో ఇంట్రెస్టింగ్ బజ్ వినిపిస్తుంది. ఈ చిత్రంలో ఓ ముఖ్య పాత్ర కోసం మేకర్స్ బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ పేరుని చూస్తున్నారట. మరి దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఇది వరకే సంజయ్ దత్ కేజీయఫ్ 2 అలాగే దళపతి విజయ్ నటించిన చిత్రాలు "లియో" లో నటించిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు టాలీవుడ్ లో ఈ సినిమాలో కనిపించనున్నారో లేదో అనేది వేచి చూడాలి.


## టీజర్ తర్వాత

## "క్యాప్టెన్ మిల్లర్" పై భారీ అంచనాలు.!

కోలీవుడ్ గ్లోబల్ స్టార్ ధనుష్ హీరోగా ప్రియాంక మోహన్ హీరోయిన్ గా దర్శకుడు అరుణ్ మాతేశ్వరన్ తెరకెక్కించిన భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "క్యాప్టెన్ మిల్లర్" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈరోజు ధనుష్ బర్త్ డే కానుకగా అయితే ఈ సినిమా అవైటెడ్ టీజర్ ని మేకర్స్ రిలీజ్ చేయగా ఇది మాత్రం ఫ్యాన్స్ కి ఓ బిగ్ ట్రీట్ అని చెప్పాలి. అంతే కాకుండగా కోలీవుడ్ సినిమా నుంచి ఓ బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ గా రాబోతున్నట్టుగా కూడా ఈ చిత్రం ప్రామిస్ చేసింది. దీనితో టీజర్ తర్వాత మాత్రం సినిమాపై మరింత స్థాయిలో హైప్ నెలకొంది అని చెప్పాలి. ఇక ఈ భారీ చిత్రంలో కన్నడ స్టార్ నటుడు శివ రాజ్ కుమార్ కీలక పాత్ర చేస్తుండగా సందీప్ కిషన్ కూడా ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాడు. మరి ఈ చిత్రానికి జివి ప్రకాష్ సంగీతం అందిస్తుండగా సత్య జ్యోతి ఫిల్మ్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు.




## దుల్కర్ మరో తెలుగు సినిమా.. ఈసారి కాస్త క్రేజీగా




మలయాళీ యాక్టర్ గా కెరియర్ ప్రారంభించిన దుల్కర్ సల్మాన్ తక్కువ టైంలోనే నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్నాడు. మహానటి మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టారు. గత ఏడాది సీతారామం సినిమాతో కెరియర్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకున్నారు. ఈ చిత్రం రిలీజ్ అయిన అన్ని భాషలలో సూపర్ హిట్ అయ్యింది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో క్లాసిక్ చిత్రాల సరసన సీతారామం కూడా చేరిపోతుంది. అంతలా ఈ సినిమా ప్రేక్షకులకి కనెక్ట్ అయ్యింది. అలాగే మూవీలో దుల్కర్ సల్మాన్ పెర్ఫార్మెన్స్ కి కూడా అందరూ ఫ్యాన్స్ అయిపోయారు. ఈ సినిమాతో తెలుగులో కూడా దుల్కర్ కి మంచి మార్కెట్ క్రియేట్ అయ్యిందని చెప్పొచ్చు. ప్రస్తుతం దుల్కర్ మలయాళంలో ఓ పాన్ ఇండియా మూవీ చేస్తున్నారు. మాఫియా బ్యాక్ డ్రాప్ కథతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. దీని తర్వాత మరల తెలుగులో మూవీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సార్ మూవీతో ఈ ఏడాది బ్లాక్ బస్టర్ ని ఖాతాలో వేసుకున్న వెంకీ అట్లూరి మరల సితారా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో ఇంకో మూవీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇప్పుడు దుల్కర్ సల్మాన్ తో ఈ మూవీని కన్ఫర్మ్ చేసుకొని అఫీషియల్ గా ఫస్ట్ లుక్ పోస్టర్ తో ఎనౌన్స్ చేశారు. ఓ కామన్ మెన్ ఊహించని విధంగా కోటీశ్వరుడుగా ఎలా మారాడు అనే పాయింట్ తోనే ఈ మూవీ కథ ఉంటుందని చిత్ర యూనిట్ క్లారిటీ ఇచ్చింది. అయితే దుల్కర్ సల్మాన్ నుంచి వచ్చిన గత రెండు తెలుసు సినిమాలు సీరియస్ నోట్ లో ఉంటాయి. అయితే పోస్టర్ ఈ మూవీ టైటిల్ బట్టి చూస్తే కచ్చితం దుల్కర్ లోని ఎంటర్టైన్మెంట్ కోణాన్ని కూడా బయటకి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. లక్కీ భాస్కర్ అని ఈ చిత్రానికి టైటిల్ పెట్టారు. అలాగే పోస్టర్ లో డబ్బుని చూపిస్తూ వాటి మధ్యలో దుల్కర్ సల్మాన్ పేస్ ని రివీల్ చేశారు. ఇక ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించనున్నారు. నవీన్ నూలి ఎడిటర్. అయితే హీరోయిన్ ఎవరనేది మాత్రం ఇంకా కన్ఫర్మ్ చేయలేదు. సితార ఎంటర్టైన్మెంట్స్ తో పాటు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఫార్చ్యూన్ 4 సినిమాస్ బ్యానర్ కూడా ఈ చిత్రంలో నిర్మాణ భాగస్వామిగా ఉంది. మరి ఈ చిత్రంలో దుల్కర్ టాలీవుడ్ హ్యాట్రిక్ హిట్ ని తన ఖాతాలో వేసుకుంటాడేమో చూడాలి.

## డిజిటల్ ప్రీమియర్ కి సిద్ధమైన "రంగబలి"

టాలీవుడ్ యంగ్ హీరో నాగ శౌర్య ప్రధాన పాత్రలో, డైరెక్టర్ పవన్ బసంశెట్టి దర్శకత్వం లో తెరకెక్కిన రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ రంగబలి. ఈ చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను అలరించడం లో విఫలం అయ్యింది. బాక్సాఫీస్ వద్ద అనుకున్న స్థాయిలో వసూళ్లను రాబట్టలేదు. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ ప్రీమియర్ గా ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయిపోయింది. ఈ చిత్రం ఆగస్ట్ 4 నుండి నెట్ ఫ్లిక్స్ లో ప్రసారం కానుంది. ఈ చిత్రం ను థియేటర్ల లో మిస్ అయిన వారు చూసేందుకు ఇది మంచి అవకాశం. ఈ చిత్రం డిజిటల్ గా ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి. యుక్తి తరేజా హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం లో మురళి శర్మ, సత్య, షైన్ టామ్ చాకో తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి పవన్ సి హెచ్ సంగీతం అందించారు.




జై భీమ్

బహుజనులు అంటే ఎవరు?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే

ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం సాధించడమే

ఆలోచించండి!
➤2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO) వారు కులాల జనాభా నిష్పతి
➤BC 41%, SC 20%, ST 9%, OC 30%
➤ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%, ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది

50% రిప్రజెంటేషన్
మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం

బీసీలను సీఎం చెయ్యాలి
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం
అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం

మనం గెలవాలంటే MAM ను ఆచరించాలి
MAM అంటే
M : ఆశయా లకు, నీకు ,మద్దతు ఇచ్చే వాళ్ళని మెంబర్స్ గా చేసుకోవాలి, నిన్ను ఇష్టపడే వాళ్ళని నాయకుడిగా నామినేట్ చేయాలి
A : నిన్ను నీ కమిటీలను కాపాడటానికి అడ్వకేట్స్ కమిటీని పెట్టాలి
M : నిన్ను ప్రపంచానికి పరిచయం చేసి నాయకుడుగా గెలిపించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మీ చేతిలో ఉండాలి

5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా MLC గా ఉండాలని సమర్ధిస్తుంది

కుల రహిత సమాజం
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోరుకున్న కులరహిత సమాజం కోరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్దతు.

శివ భాగ్య రావు బహుజన్, IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989